VELTHURU TELUGU DAILAY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
హైదరాబాద్
మంగళవారం 07.04.2026
సంపుటి: 07 సంచిక: 301
పేజీలు: 12 వెల: రూ. 5/
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH
Velthuru Newspaper



'డెకాయిట్' యాక్షన్ థ్రిల్ చేస్తుంది, ప్రేమకథ ప్రేక్షకుల మనసులో నిలిచి పోతుంది హీరో అడివి శేష్ 11





# ఏమి చేసినా ప్రజల కోసమే

## అభివృద్ధిలో అందరినీ కలుపుకునిపోతాం

- మా ఎమ్మెల్యేలు లేరని పనులను ఆపం
- ప్రజలను ఇబ్బంది పెట్టడం మా అభిమతం కాదు
- భట్టి నాటి 'పీపుల్స్ మార్చ్' హామీల అమలు షురూ
- ఆదిలాబాద్ జిల్లాలో రూ.614 కోట్ల పనులు
- ఎయిర్ పోర్టు తెస్తున్నాం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం

ఆదిలాబాద్, ఏప్రిల్ 6, వెలుతురు:
జల్ జంగల్ నినాదంతో పోరాట స్ఫూర్తిని చాటిన కొమురం భీమ్ గడ్డ ఇది.. అభివృద్ధికి నోచుకోని ఆదిలాబాద్‌ను పాలమూరు జిల్లాతో సమానంగా అభివృద్ధి చేయాలని ప్రేంసాగర్ రావు అనేవారు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికల ముందు భట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు నిండిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్రిలో సోమవారం జరిగిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. పీసీసీ అధ్యక్షుడిగా నిర్మల్‌లో నిరసన తెలిపినా, ఇంద్రవెల్లిలో దండోరా పెట్టినా, భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించినా ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే అని తెలిపారు. ధైర్యం భయంగా

మిగతా 2వ పేజీలో..

## రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునర్నిర్మాణం

- ఆధునికీకరణ పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ
- మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సీఎం



2

## అంతర్జాతీయ ప్రమాణాలతో గచ్చిబౌలి స్టేడియం

క్రీడల్లో దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి
స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2

## ఐక్యతతో పార్టీ గెలుపునకు కృషిచేయాలి

- త్రిస్సూర్ జిల్లాల్లో మంత్రి శ్రీధర్‌బాబు సుడిగాలి ప్రచారం 3



## గజ్వేల్ బంద్ ప్రశాంతం

కేసీఆర్ కార్యాలయంపై దాడికి నిరసన 3



## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

మాజీ ఐపిఎస్ డీటీ నాయక్‌తో కవిత భేటీ 3



## ఫుడ్ సేఫ్టీ అందరి బాధ్యత

- అవేర్‌నెస్ వాకథాన్‌లో మంత్రి దామోదర్

హైదరాబాద్,ఏప్రిల్ 6, వెలుతురు:
ఫుడ్ సేఫ్టీ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ఆహార ఉత్పత్తిదారులు, వ్యాపారులు, వినియోగదారులందరి సమష్టి బాధ్యత అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్‌లో సోమవారం పాల్గొన్న ఆయన జలవిహార్ వద్ద జెండా ఊపి వాక్‌ను ప్రారంభించారు. హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో వాకథాన్ ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం చిన్నవి, పెద్దవి కలిపి

మిగతా 3వ పేజీలో..

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక



3

# అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

- ఇక్కడ సభ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన
- రూ.1238 కోట్ల పనులకు శంకుస్థాపన చేశాం
- ప్రజలే కేంద్రంగా మా పాలన
- ప్రజల ఆలోచనే మా విధానం
- పిప్రి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి 3







## పాతబస్తీని మజ్లిస్ కు రాసిచ్చారా?

దౌర్జన్యాలు, దోపిడీ, దొంగతనాలు చేసుకోవడానికి అనుమతిచ్చారా?
జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై దాడులు చేస్తున్నా చర్యలు తీసుకోరా?
పాతబస్తీకి ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్ ను అమలు చేస్తున్నారా?
మీరే హోం... మీ చేతగానితనానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి
కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేకుండా పోయింది
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 2



## ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

ఏ మేరకు అమలు జరిగిందో ప్రజలను అడగండి
మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు 2

## సామాన్య కార్యకర్తలే బలగం

- బీజేపీ ఆవిర్భావ దిన వేడుకల్లో రామచందర్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 6, వెలుతురు:
కోట్లాదిమంది కార్యకర్తల నిస్వార్థ త్యాగం, అంకితభావం వల్లే బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని పార్టీ

మిగతా 3వ పేజీలో..





## కోహెడ మార్కెట్ భూమిపై రేవంత్ రెడ్డి కన్ను 3

రూ.3 వేల కోట్ల భూమిని అనుయాయులకు కట్టబెట్టే కుట్ర
పండ్ల మార్కెట్ సందర్శనలో మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

# అంతర్జాతీయ ప్రమాణాలతో గచ్చిబౌలి స్టేడియం

- **క్రీడల్లో దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి**
- **స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 6, వెలుతురు:

తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో ముఖ్యమంత్రి నేతృత్వంలో స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశం జరిగింది. గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్‌పై సభ్యులతో ముఖ్యమంత్రి చర్చించారు. అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలకు హైదరాబాద్ గమ్యస్థానంగా ఉండేలా సమీకృత క్రీడా కేంద్రంగా గచ్చిబౌలి స్టేడియంను అభివృద్ధి చేయాలని సూచించారు. ఇండోర్, ఔట్ డోర్ స్టేడియం, శిక్షణ పొందేందుకు అత్యాధునిక ప్రపంచస్థాయి మౌలిక వసతులతో గచ్చిబౌలి స్టేడియంను తీర్చిదిద్దాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించాలన్నారు. అన్ని రకాల క్రీడలకు శిక్షణ అందించేలా శిక్షణ కేంద్రాలను నిర్మించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను బోర్డు సభ్యులకు వివరించారు. సీఎస్ఆర్ నిధులతో గచ్చిబౌలి స్టేడియంను అత్యద్భుతంగా అభివృద్ధి చేసేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని కోరారు. దేశంలోనే బెస్ట్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి అన్నారు. స్టేడియం అభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టే వారికి అవసరమైతే వారి బ్రాండింగ్‌ను ప్రోత్సహించుకునే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. క్రీడల్లో హైదరాబాద్‌ను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. జూన్ 2లోగా ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో హెలిప్యాడ్ సహా అన్ని ప్రపంచస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎయిర్ పోర్టు నుంచి క్రీడాకారులు నేరుగా హెలికాప్టర్‌లో స్టేడియంకు చేరుకునేలా ఏర్పాట్లు ఉండాలంటూ భవిష్యత్తులో స్టేడియం నిర్వహణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్టేడియం అభివృద్ధికి సంబంధించి ఆర్కిటెక్చర్‌ను నియమించామని, అభివృద్ధిపై బోర్డుకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దీర్ఘకాలంలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సమావేశంలో స్పోర్ట్స్ హబ్ సభ్యులు కొణిదెల ఉపాసన, కావ్య మారన్, సంజీవ్ గోయెంకా, సి.శశిధర్, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండీ సోనీ బాలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునర్నిర్మాణం

నిర్మల్/ఆదిలాబాద్, ఏప్రిల్ 6, వెలుతురు:

నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. దక్షిణ భారత దేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభ్యాసాలకు ఆలవాలమైన క్షేత్రం పునర్నిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్ఠితమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకనుగుణంగా సమున్నతమైన రాజగోపురం, కోనేరు, ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టుకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, విప్ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రతీతి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారనేది స్థల పురాణం. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా వేల సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్టు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు పీఠాధిపరులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు. గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించిన పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపు 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మిక పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం అవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనక భాగం లో వృక్షాలతో ఆలరాలేలా మొక్కలు నాటనున్నారు.. గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్‌లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరుకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా చేపట్టనున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

*ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా*

గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు.

# ఏమి చేసినా ప్రజల కోసమే అభివృద్ధిలో అందరినీ కలుపుకునిపోతాం

మొదటిపేజీ తరువాయి



మారి.. భయం పోరాటంగా మారి ఉక్కు సంకల్పంతో ఆనాడు పోరాటం కొనసాగించాం ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చామన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతాం.. అందుకే పార్టీలకతీతంగా ఈ సభలకు ఆహ్వానించామన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడైనా చూశారా అంటూ ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలి.. అభివృద్ధికి కలిసి వచ్చిన మిత్రులకు అభినందనలు తెలియజేస్తున్నా అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేశామని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తేనే అభివృద్ధి చేస్తామని మేం ఎప్పుడూ అనలేదు.. మేం పార్టీలు చూడలేదు.. ప్రజల కష్టాలు చూసి సంక్షేమ అమలు చేస్తున్నామని చెప్పారు. ఏనాడైనా గత ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలు చేసిందా,సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలని ఎప్పుడైనా ఆలోచన చేశారా అని నిలదీశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఆడబిడ్డలను ప్రోత్సహిస్తున్నామని, మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్తత్తుల మార్కెటింగ్‌కు హైటెక్ సిటీలో షాపులను కేటాయించామని వివరించారు. ఈ వేదికగా మాట ఇస్తున్నా.. పెండింగ్‌లోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాదు.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామి హామీ ఇచ్చారు. ఆదిలాబాద్‌కు సాగు నీరు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత తమది అన్నారు. ఎర్ర బస్సు తిరగడమే కష్టమైన ఈ ప్రాంతంలో కేంద్రంతో మాట్లాడి ఎయిర్‌పోర్టు మంజూరు చేయించామని, త్వరలోనేళ్ల వీలైతే జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శిలాఫలకం వేసే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.

**పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

ఆదిలాబాద్ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోందని తెలిపారు. ఆదిలాబాద్‌లో యూనివర్సిటీకి సంబంధించి భూసేకరణ చేపట్టామని, త్వరలోనే ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామరని, బాసర జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు మంజూరు చేశామని, ఆలయ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రేంసాగర్ రావు అభ్యర్థన మేరకు గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఆదిలాబాద్ జిల్లాకు ఏమేం కావాలో అంచనాలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రతీ రెండు నెలలకోసారి ఈ జిల్లాకు వస్తూనే ఉంటా.. నిధులు తెస్తూనే ఉంటాం అన్నారు. మేం పాలకులం కాదు... ప్రజల సేవకులం అన్నారు. అంతకుముందు పిప్రికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖలకు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ముందు తన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన హామీల అమలుకు సంబంధించిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాడు భట్టి పాదయాత్రలో ఇండ్లు లేవని, ఆర్థిక భరోసా లేదని ఎందరో తమ బాధలు చెప్పుకున్నారు. వారందరికీ నేడు ఇండ్లు, రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక భరోసాకు ప్రభుత్వం బాటలు వేసింది.

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

విక్రమార్క నాడు ఇచ్చిన హామీలకు సంబంధించి రూ.614 కోట్ల వ్యయం కాగల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మంత్రులు. ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. జైనథ్ గ్రామంలో రూ.20 కోట్లతో నిర్మించిన మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల బాలుర భవనం, ఆదిలాబాద్ మున్సిపాలిటీలో రూ.20 కోట్లతో మైనారిటీ గురుకుల బాలికల విద్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. సిరికొండ నుంచి దస్నాపూర్, పిట్ట బంగారం మీదుగా ఇంద్రవెల్లి వరకు 13.46 కోట్లతో నిర్మించిన లాంగ్ స్పాన్ బ్రిడ్జిని ప్రారంభించారు. రూ.141.07 కోట్ల వ్యయం కాగల బోథ్ నియోజకవర్గంలోని బజార్ హత్నూర్ బోథ్, నేరడిగొండ, మండలాల్లోని పిప్పిరి ఎత్తిపోతల, తేజపూర్ ఎత్తిపోతల, బుగ్గారం ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశారు. రూ.6.435 కోట్ల అంచనాలతో అదిలాబాద్ రూరల్ మండలం లాండసాంగి చెక్‌డ్యాం పనులకT శంకుస్థాపన, ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లోని ముత్నూర్ చిన్న ఎత్తిపోతల పథకం, చిక్మన్ వాగు ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్ల అంచనాలతో బోథ్ నియోజకవర్గం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు, బోథ్ మండలం పొచ్చరలో రూ.42.15 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.20.40 కోట్లతో ఐటీడీఏ ఉట్నూరు పరిధిలో నాగోబా ఆలయ సుందరీకరణ పనులకు, రూ.15 కోట్లతో ఉట్నూరు మండలం లక్కారంలో ఐటీడీఏ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇచ్చోడ నుంచి డెడ్రా గ్రామం వరకు రూ.30 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు, రూ.30 కోట్ల అంచనాలతో అదిలాబాద్ పురపాలక సంఘంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. రూ.9.45 కోట్లతో ఉత్తర విద్యుత్ కంపెనీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ అదిలాబాద్ పరిధిలో బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు బోథ్, నేరేడుగొండ మండలాల్లోని 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం, కుచలాపూర్‌లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, ధనుర్‌బి 33/11 కేవీ విద్యుత్ కేంద్రం, కుట్టి ఉప కేంద్రాలకు, బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. నిర్మల్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల అంచనాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పనులకు, రూ.205 కోట్ల అంచనాలతో బాసర ఆలయ అభివృద్ధికి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.11.76 కోట్లతో ఆసిఫాబాద్ జిల్లా కెరిమిరి మండలంలో కేసులగూడ గ్రామంలో అమ్మనమడుగు ప్రాజెక్టుకు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేసిన పత్రాలను పంపిణీ చేశారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన మచ్చర్ల రేఖ, ఆదే హిరాణి, చునకర్ రాధా, కద్తాల రామయ్య, శంకర్, ఆనందరావు, ఇప్పా కిష్టాబాయ్, రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామ పంచాయతీకి చెందిన గుండేటి భాగ్యలక్ష్మి, గోట్ల రజిత, అఖిల సప్తక్క, ఆత్రం సరోజ, షేక్ మహిముద, జైపూర్ మండలం టేకుమట్లలోని గోనె పద్మ, కోల శారద, ఉరుగొండ పద్మ, మాటూరి లలితతోపాటు మరో పదిమందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పత్రాలను సీఎం, డిప్యూటీ సీఎం అందజేశారు. పాత మంచిర్యాల పట్టణంలో జ్యూస్ షాప్ నిర్వహిస్తున్న రాజేందర్‌కు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మంజూరు చేసిన ప్రొసీడింగ్‌ను అందించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి మంజూరు చేసిన ప్రొసీడింగ్‌ను అందించిచారు. ఉమ్మడి జిల్లాలోని 30,149 స్వయం సహాయక సంఘాలకు 202526సంవత్సరానికి వడ్డీ లేని రుణాలు రూ.53.50 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, పారదర్శకమైన పౌర సేవలు, విద్యా, వైద్యం, ఆరోగ్యం వంటి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ఐదు గ్రామ పంచాయతీలు పిప్రి, ముఖ్రా కే, నార్నూర్, ముత్నూరులకు భారతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ ఐఎస్‌వో సర్టిఫికెట్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో సర్పంచ్‌లకు సర్టిఫికెట్‌లను అందజేశారు. అలాగే కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ అందజేశారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం సిర్గాపూర్‌లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



# పాత బస్తీని మజ్లిస్‌కు రాసిచ్చారా?

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:

అక్రమ నిర్మాణాల కూల్చివేతకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై దాడులకు తెగబడ్డ మజ్లిస్ నేతలను అరెస్ట్ చేయకపోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలు కూల్చిన చోటే గంటల వ్యవధిలో మళ్లీ నిర్మాణాలు చేపట్టినా చేష్టలూడిగిపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ‘‘సీఎం గారు... పాత బస్తీని మజ్లిస్ కు రాసిచ్చారా? వాళ్లు ఎవరిపైనైనా దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు, దొంగతనాలు చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారా? పాతబస్తీకి ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్ ను అమలు చేస్తున్నారా?’’అని ప్రశ్నించారు.

సోమవారం రోజున సాయంత్రం పాతబస్తీలోని హైకోర్టు సమీపంలోని మురళీధర్ ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అనంతరం బెంగాలీ కుటుంబాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చొరబాటు దారుల ఓట్లతో గెలవాలని మమతా బెనర్జీ కుట్రలు చేస్తోందన్నారు. బంగ్లా చొరబాటుదారులతో దేశ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ వేయనీయకుండా మమతా బెనర్జీ ప్రభుత్వం ఇబ్బందులు సృష్టిస్తోందదన్నారు. దేశభక్తులకు, దేశ ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేయించి గెలిపించాలని బెంగాలీ కుటుంబాలను అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏమన్నారంటే... హైదరాబాద్‌లో దాదాపు 60 వేల మంది బెంగాలీలు నివసిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడున్న వాళ్ల బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతో మాట్లాడి బీజేపీకి ఓటేయించాలని కోరుతున్నా. బీజేపీకి ఓటేయిస్తామని హైదరాబాద్ లోని బెంగాలీ సమాజమంతా హామీ ఇచ్చారు. బెంగాల్ లో మమతా బెనర్జీ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోంది. బంగ్లాదేశ్ చొరబాటుదారులకు రెడ్ కార్పెట్ పరుస్తూ దేశ భద్రతకు ముప్పు కలిగేలా చేస్తున్నారు. బెంగాల్‌లో ఉండలేక చాలా మంది బెంగాలీలు హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డారు. పాతబస్తీలోనూ బెంగాలీ కుటుంబాలు ఉండలేని విధంగా పరిస్థితులు నెలకొన్నాయి. 2014 కంటే ముందే యూపీఏ పాలనలో బంగ్లాదేశ్, ఇతర దేశాల నుండి అక్రమంగా వేల మంది హైదరాబాద్ కు వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చి రెడ్ కార్పెట్ పర్చారు. చొరబాటుదారులతో దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. బెంగాల్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ వేసేందుకు కేంద్రం ముందుకొస్తే... మమతా బెనర్జీ అడ్డంకులు సృష్టిస్తోంది. చొరబాటుదార్ల ఓట్లతో గెలవాలని మమతా బెనర్జీ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. దేశభక్తులకు, దేశ ద్రోహులకు మధ్య బెంగాల్‌లో ఎన్నికలు జరగబోతున్నాయి. బీజేపీకి ఓటేసి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని బెంగాల్ ప్రజలను కోరుతున్నా. పాతబస్తీలో కొంత మంది బెంగాలీ కుటుంబాల పిల్లలను మజ్లిస్ గూండాలు డ్రగ్స్ ఎరవేసి లోబర్చుకునే ప్రయత్నం చేశారు. మజ్లిస్ గూండాల అరాచకాలకు పోలీసులూ వత్తాసు పలకడం సిగ్గు చేటు. పాత బస్తీలో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై మజ్లిస్ ఎమ్మెల్సీ, నాయకులు అడ్డుకుని దౌర్జన్యం చేసినా చర్యలు తీసుకునే పాపాన పోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనానికి నిదర్శనం. మజ్లిస్‌కు రేవంత్ రెడ్డి పూర్తిగా దాసోహమయ్యారు. ఫలితంగా జీహెచ్ఎంసీ కూల్చిన అక్రమ నిర్మాణాల స్థలంలో మళ్లీ మజ్లిస్ నేతలు నిర్మాణాలు చేపట్టినా చేష్టలుడిగి చూస్తుండటం సిగ్గు చేటు. రేవంత్ రెడ్డి సీఎంగా, హోం మంత్రిగా ఉన్నా ఏమీ చేయలేని అసమర్థుడి మిగిలారు.హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలుస్తుంటే అడ్డుకుంటే బీజేపీ కార్యకర్తలపై, పేదలపై లాఠీ ఛార్జ్ చేసి కేసులు పెట్టారు. పాతబస్తీలో మాత్రం అక్రమ నిర్మాణాలను కూలుస్తున్న అధికారులపై మజ్లిస్ దాడులు చేస్తున్నా కనీసం కేసులు పెట్టలేని అసమర్థ సర్కార్ నడుస్తోంది. పాతబస్తీని మజ్లిస్ నేతలకు పూర్తిగా ధారాదత్తం చేశారా? పాతబస్తీలో ఒక రూలు... ఇతర ప్రాంతాలకు మరో రూల్ అమలు చేస్తున్నారా? మజ్లిస్ నేతలు పాతబస్తీలో దొంగతనాలు, దోపిడీలుసహా ఏదైనా చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా?

# ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

- **ఏ మేరకు అమలు జరిగిందో ప్రజలను అడగండి**
- **కేరళకు వెళ్లి అబద్దాలు ప్రచారం చేయడం కాదు**
- **మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**



నల్లగొండ, ఏప్రిల్ 6, వెలుతురు:

కేరళంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొప్పలు చెబితే అక్కడ రేవంత్‌ను చూసి వోటేసేదెవరని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలయ్యాయని నిరూపించగలరా అని సవాల్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సర్కారును శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగదార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర భవిష్యత్తును అభాసుపాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఎక్కవ కాలం ప్రజల్లో నిలవలేరన్నారు. గ్రామాల్లో తిరిగి తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. ప్రధాన అంశాలైన గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దులపై చర్చలు నడుస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని విమర్శించారు. గజ్వేల్‌లో మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై చేసిన దాడి ప్రభుత్వ కార్యాలయంపై దాడేనన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ మంత్రి పార్లమెంట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగెటివ్‌గా మాట్లాడారని, ఆయనకు తన శాఖపై పూర్తి అవగాహన లేదని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆ నియోజకవర్గ ప్రజలతో రెఫరెండం పెట్టిస్తే తెలుస్తుందన్నారు. బయటకు వస్తే కాంగ్రెస్ అంటూ, విచారణ జరిపితే ఎమ్మెల్యే పదవి పోతుందని బీఆర్ఎస్‌లో ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం ఊసరవెల్లి రాజకీయాన్ని తలపిస్తున్నదన్నారు. మేడారం జాతరలో నాసిరకం పనులు చేయడంతోనే రెండు టన్నుల బండరాయి బాలుడి కాలుపై పడి తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించారన్నారు. ప్రమాదాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటే కాంగ్రెస్ పాలనలో అడుగంటుతున్నాయని, దీంతో వ్యవసాయ బావుల్లో రైతులు పూడిక తీస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని ప్రజాపీడిత పాలన అని ఆయన ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు, దాడులకు సీఎం రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నాడని, హామీలు మరిచి దాడులతో డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తున్నారనని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారికి ఎలా బుద్ధి చెప్పాలో ప్రజానీకానికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

# అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

ఆదిలాబాద్,ఏప్రిల్ 6, వెలుతురు:

ఈ రాష్ట్రంలో పుట్టడం పెరగడం మా అదృష్టం అని ప్రజలు అనుకునే రీతిలో పాలన చేస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎన్నికల ముందు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు సంబధించి సోమవారం జిల్లాలో పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గం పిప్రిలో జరిగిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఇక్కడ బహిరంగ ఏర్పాటు నా ఆలోచన కాదు.. ముఖ్యమంత్రి ఆలోచన అని చెప్పారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించి చర్చిస్తున్న క్రమంలో మనది ప్రజల ప్రభుత్వం.. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహిద్దాం.. పిప్రి నుంచి ఖమ్మం వరకు మీరు నడుస్తూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఉంటారు.. వారు చెప్పిన అనేక సమస్యలు విని ఉంటారు.. వాటికి సంబధించిన పనులను వెంటనే మంజూరు చేసి అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ హామీలన్నీ అమలు చేసి నిజం చేద్దాం.. అదే నిజమైన ప్రజా పాలన' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారన్నారు. ఆనాడు మండుటెండల్లో నాతో నడిచి పాదయాత్రను విజయవంతం చేశారు.. ఈరోజు రూ.1238 కోట్ల విలువైన పనులు అన్నిటికీ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని భట్టి విక్రమార్క చెబుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక రాజకీయ సభ కాదు.. ఆనాడు తాను ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఈ సభ అని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తాయి.. కానీ అధికారంలోకి రాగానే మర్చిపోతాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ తాము పాలకులం కాదు సేవకులం అనే భావనతో ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అధికారం అంటే హోదా అని అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డికి గాని, డిప్యూటీ సీఎంగా నాకు కానీ, తమ కేబినెట్ సభ్యులకు గానీ లేదు అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే 99% హామీలు అమలు చేసిన గొప్ప ప్రభుత్వం తమది అని¾ చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలో నడుస్తున్నప్పుడు ఇల్లు లేదని, పదేళ్లుగా ఇల్లు కోసం గోడు వెళ్ళబోసు కుంటున్నామని అనేకమంది ఎన్నికల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.. ఓవైపు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేతగా తాను పాదయాత్ర చేశాము. ఆనాడు మాతో గోడు వెళ్ళబోసుకున్న ఆడబిడ్డల మాటలను దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి రాగానే రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం.. నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించి చిత్తశుద్ధిని చాటుకున్న ప్రభుత్వం తమది అని డిప్యూటీ సీఎం తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. నిన్న కూడా ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు.

*ప్రపంచంతో మన బిడ్డలు పోటీపడేలా యంగ్ ఇండియా స్కూల్స్*

రాష్ట్ర ప్రభుత్వానికి మానవీయ కోణం ఉంది. అంతరాలు లేని సమాజం నిర్మించాలన్న ఆలోచనతో ప్రపంచంతో మన బిడ్డలు పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేశారు. ఒక్కో పాఠశాలను రూ.200 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ తరహా పాఠశాలలు లేవంటూ అన్ని వర్గాల పిల్లలను ఒకే దగ్గర చదివిస్తూ వసుదైక కుటుంబంగా రాష్ట్రం ఎదగాలన్నదే సీఎం ఆలోచన అని అన్నారు. ఈరోజు ఒక్కరోజే మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాదు కొత్తగా అనేక పథకాలు అమలు చేస్తుంటే ఇతర రాష్ట్రాల నుంచి ఫోన్లు చేసి మీ రాష్ట్రంలో ఇన్ని పథకాలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఆశ్చర్యపోతూ అడుగుతున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటి పెద్దకు అనుకోని ప్రమాదం జరిగితే భరోసాగా నిలవాలన్న ఆలోచనతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, ఆదిలాబాద్ లాంటి జిల్లాల్లో బిడ్డలు పాఠశాలకు వెళ్లాలంటే అర్ధాకలితో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు తలకెక్కని పరిస్థితి.. అందుకని రాష్ట్రంలోని ఏ బిడ్డా ఆకలితో బడికి వెళ్ళవద్దని భావించిన సీఎం ప్రతి బిడ్డకు బడికి రాగానే ఉదయం అల్పాహారంతోపాటు రాగి జావ లేదంటే పాలు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని తన కుటుంబాన్ని కాదు రాష్ట్రాన్ని పైకి తెస్తారని విద్య కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంతో దూరం నుంచి ఎండలో పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు తరలివచ్చారంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా తాను. కేబినెట్ సహచరులం అందరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చాం.. పేదలు, రైతుల పరిస్థితి తెలిసిన వాళ్లం అని డిప్యూటీ సీఎం చెప్పారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగాలి.. ప్రజల ఆలోచన మా విధానం.. ప్రజల ఆలోచన మా ఎజెండా అని చెప్పారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో రాష్ట్రం పోటీ పడాలనేదే తమ కేబినెట్ ఆలోచన.. మాకు వ్యక్తిగత అజెండాలు లేవు అని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రం బాగుపడాలి.. మహిళలు, పేదలు బాగుపడాలి.. కోరి తెచ్చుకున్న తెలంగాణను ప్రజలే పాలించాలి.. ఫ్యూడల్స్ ద్వారా కాదు అని స్పష్టం చేశారు. అలాంటి ఈ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలని ప్రజలకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. పైసా పైసా పోగు చేస్తాం.. ప్రజలకే పంచుతాం అన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం అన్నారు. ఈసదర్భంగా సీఎం కప్ రెండో ఎడిషన్‌లో వివిధ క్రీడలలో ఆదిలాబాద్ జిల్లా 32పత□కాలను సాధించి రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో క్రీడాకారులకు సీఎం రేవంత్‌రెడ్డి ట్రోఫీని అందజేశారు.

# ఫుడ్ సేఫ్టీ అందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి

సుమారు 1.41 లక్షల ఆహార వ్యాపార సంస్థలు ఉన్నాయని, వీటిలో 80 శాతం పట్టణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉండటం నగరాల్లో తినడానికి సిద్ధంగా, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలకు ఉన్న అధిక డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. దురదృష్టవశాత్తూ ఈ పరిస్థితిని కొంతమంది దుర్వినియోగం చేస్తూ దాదాపు ప్రతీ ఆహార పదార్థంలో కల్తీకి పాల్పడుతున్నారన్నారు. ఉప్పు, పప్పులు, చింతపండు, చక్కెర, చాయ్ పత్తి.. ఇలా దేన్నీ వదలడం లేదని, ఇంకొంతమంది నాసిరకం నూనెలు, నాణ్యత లేని పదార్థాలతో ఆహారం తయారు చేసి విక్రయిస్తున్నారని, ఇలాంటి కల్తీ, నాసిరకం ఆహారం వినియోగం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ, నాసిరకం ఆహారం తిన్న ప్రజలు జీర్ణకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీర్ఘకాలంలో మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల వ్యాధులు, అధిక బరువు వంటి సమస్యలకు కూడా కల్తీ, నాసిరకం ఆహారం కారణమవుతుందని వైద్యులు చెబుతున్నారని తెలిపారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అంతటా నాన్‌కమ్యూనికబుల్ వ్యాధులు పెరుగుతుండటానికి అనారోగ్యకర ఆహార అలవాట్లు ఒక ప్రధాన కారణంగా నిలుస్తున్నాయన్నారు. ఈ రోగాల వల్ల ప్రజలు శారీరకంగా ఇబ్బందిపడడంతో పాటు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని, పరోక్షంగా ఇదంతా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భవిష్యత్తులో తనిఖీలను మరింత కఠినతరం చేసి, ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తామని మంత్రి దామోదఽ స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ అమలు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, కొత్తగా 24 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించామని, ఐదు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ వాహనాలను రంగంలోకి దింపామని చెప్పారు. నిజామాబాద్, హన్మకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో రూ.15 కోట్లతో మూడు కొత్త రీజినల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు ఫుడ్ సేఫ్టీ కోసం కూడా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సంకల్పించారని తెలిపారు. శాస్త్రీయ అధ్యయనం అనంతరం త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చి ఆహార కల్తీ కేటుగాళ్లపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పౌరుడికి సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.



అదే సమయంలో ఫుడ్ ఇండస్ట్రీ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, ఈ రంగం అభివృద్ధిని ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే బాధ్యతతో కూడిన వృద్ధిని కూడా ఆశిస్తోందని అన్నారు. 'ఈట్ రైట్ స్టే హెల్తీ' అనే సందేశాన్ని అందరం ఆచరిద్దాం.. కలిసికట్టుగా ఆరోగ్య తెలంగాణ నిర్మించుకుందాం అని మంత్రి రాజనర్సింహ పిలుపునిచ్చారు. వెయ్యిమంది విద్యార్థులు, యువత జలవిహార్ నుంచి హెచఎండీఏ గ్రౌండ్స్ వరకూ ఉత్సాహంగా సాగిన ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్‌లో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, తదితరులతో కలిసి మంత్రి రాజనర్సింహ నడిచారు.





## ఐక్యతతో పార్టీ గెలుపునకు కృషిచేయాలి

హైదరాబాద్, ఏప్రిల్ 6, వెలుతురు:

శాసనసభ ఎన్నికలు జరుగుతున్న కేరళంలోని త్రిస్సూర్ జిల్లాలో సోమవారం తెలంగాణ ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. త్రిస్సూర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జోసెఫ్ తాజెట్‌తో కలిసి ఆయన రెండు రోజులుగా ఒల్లూర్, నట్టిక, కైపమండలం, పుదుక్కాడ్, చలకుడి, కోడుంగల్లూర్, మనలూర్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. త్రిస్సూర్ జిల్లాలో 13 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్ రెండు స్థానాలను మాత్రమే దక్కించుకుంది. ఈసారి అధికార ఎల్డీఎఫ్ తీవ్రస్థాయిలో ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్రిస్సూర్ జిల్లాలో కాంగ్రెస్ మెజారిటీ సీట్లను దక్కించుకునే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పగలంతా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉంటున్న శ్రీధర్‌బాబు రాత్రి వేళ కాంగ్రెస్ సీనియర్ నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ గెలుపునకు అందరూ ఐకమత్యంగా కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం మహారాష్ట్రలోని పశ్చిమ నాగపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే, నాగపూర్ డీసీసీ అధ్యక్షుడైన వికాస్ ఠాక్రే శ్రీధర్‌బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రచారం తీరుతెన్నులపై చర్చించారు.

# కోహెడ మార్కెట్ భూమిపై రేవంత్ రెడ్డి కన్ను

కోహెడ, ఏప్రిల్ 6, వెలుతురు:

ఈరోజు ఇక్కడికి రాజకీయాల కోసం రాలేదు.. రైతుల కోసం వచ్చాను.. ఈ సమస్య బీఆర్ఎస్ పార్టీదో కాంగ్రెస్ పార్టీదో కాదు ఇది రైతుల సమస్య అని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి .హరీష్‌రావు అన్నారు. కోహెడ పండ్ల మార్కెట్‌ను సోమవారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పని చేయాలి.. దళారుల కోసం కాదు.. ఈ వేదిక నుండి సీఎం రేవంత్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మంత్రిని కోరుతున్నా.. లక్షలాదిమంది రైతుల కోసం ఆలోచించండి తప్ప నలుగురైదుగురు దళారుల కోసం కాదు.. అని అన్నారు. గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్లో ట్రాఫిక్ తగ్గించడానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ 200 ఎకరాల్లో ఈ మార్కెట్‌ను నిర్మించాలని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. తాను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తనతో కొట్లాడి రూ.10 కోట్లను ఫ్రూట్ మార్కెట్ కోసం చేసిన భూసేకరణలో భాగంగా ఇక్కడ రైతులకు ఇప్పించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకుని 2020లో జీవో 11 ద్వారా ఈ మార్కెట్‌ను నోటిఫై చేశామని, జీవో 216 ప్రకారం రూ.350 కోట్ల డబ్బులను మార్కెట్ కోసం బ్యాంక్ అకౌంట్‌లో ఉంచామని హరీష్‌రావు వివరించారు. రూ.1,000 కోట్లతో డీపీఆర్ తయారు చేశామని, భవిష్యత్తులో ఇక్కడే ఫ్లవర్ మార్కెట్ రావాలి.. ఫిష్ మార్కెట్ రావాలని తీర్చిదిద్దామని చెప్పారు. వందేళ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌కు రూపకల్పన చేశామన్నారు. డబ్బులు, భూమి సిద్ధంగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పని ముందుకు తీసుకెళ్లకపోగా దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన ఈ భూమిని అమ్మాలని, టీజీఐఐసీకి ఇచ్చి తమ వాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నదని హరీష్‌రావు ఆరోపించారు. రోజూ 2530 వేల మంది రైతులకు ఉపయోగపడేది ముఖ్యమా.. లేక నలుగురైదుగురు వ్యాపారులు ముఖ్యమా అని హరీష్‌రావు ప్రశ్నించారు. ఇక్కడ భూములకు ప్రత్యామ్నాయంగా దిల్ భూముల్లో మార్కెట్ కట్టిస్తాం అంటున్నారు. ఆ దిల్ భూముల జోలికి వెళ్లొద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇన్వాల్వ్ ఉంది. ఎస్సీ రైతులు పంట పండిస్తున్నారు. అలాంటి భూమి ప్రత్యామ్నాయంగా ఇస్తామంటే ఎలా నమ్మాలి అని హరీష్‌రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి భూముల మీద కన్ను పడింది.. ఎక్కడ భూములు ఉన్నా వాటిని అమ్మేయడమే పనిగా పెట్టుకున్నాడని ఘాటుగా విమర్శించారు. నీ కమీషన్ల కోసం రైతుల భూములు కూడా వదిలిపెట్టవా రేవంత్ రెడ్డీ అని నిలదీశారు. కబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్లు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ మార్కెట్ భూములపై కన్ను పడింది.. కూరగాయలు, పండ్లు పండించే రైతుల కోసం ఉన్న మార్కెట్ భూమిని అమ్మేస్తావా.. ఈ మార్కెట్‌ను ఆపే కుట్ర జరుగుతున్నది అని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ మార్కెట్ వచ్చేదాకా బీఆరఎస్ కొట్లాడుతుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కోటి ఎకరాల భూమిని నిషేధిత భూముల్లో చేర్చారంటూ ఆ భూముల్లో రైతుల భూములు చేర్చి రైతులను ఇబ్బంది పెట్టొద్దని కోరుతున్నామని హరీష్‌రావు చెప్పారు. స్వయంగా మీరు రైతు కాబట్టి ప్రభుత్వంతో కొట్లాడి ఇక్కడే మార్కెట్‌ను నిర్మించాలి అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరుతున్నాన్నారు.



# గజ్వేల్ బంద్ ప్రశాంతం

- కేసీఆర్ కార్యాలయంపై దాడికి నిరసన

గజ్వేల్, , ఏప్రిల్ 6, వెలుతురు:

గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు దాడుల సమాచారం ఉందా లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. బంద్‌లో భాగంగా ఆర్టీసీ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు

## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

హైదరాబాద్, ఏప్రిల్ 6, వెలుతురు:



ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హా ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

## సామాన్య కార్యకర్తలే బలగం

మొదటిపేజీ తరువాయి



రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. అందుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఇది కేవలం సంబరాలు చేసుకునే రోజు మాత్రమే కాదని, దేశమే ప్రథమం అనే సిద్ధాంతం పట్ల నిబద్ధతను చాటుకునే గర్వకారణమైన రోజని పేర్కొన్నారు. సామాన్య కార్యకర్తలే బలగంగా, దేశ హితమే పరమావధిగా ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని, నాడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై నేడు పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల గొంతుకగా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దృఢమైన, స్వయం సమృద్ధమైన 'వికసిత్ భారత' నిర్మాణంలో ప్రతీ కార్యకర్త భాగస్వామి కావాలని రామచందర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జాతీయ నాయకుడు మురళీధర్ రావు, శాసనమండలి ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 06, వెలుతురు:

జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్ ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.



# మూసీ పునర్జీవనం ప్రాజెక్టు: రేవంత్ సెక్యూలర్ అడుగులు అదుర్స్

చారిత్రాత్మక మూసీ పునర్జీవనం ప్రాజెక్టులో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వ మత సామరస్యపూరిత అడుగులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. తను చేస్తున్న బృహత్తర సంకల్పానికి సెక్యూలర్ పంథాను ఎంచుకోవడం సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి. అందులో భాగంగా మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. ఎనిమిది ఎకరాల్లో రూ.700 కోట్లతో ఈ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఆలయ నిర్మాణానికి డిజైన్‌ను మూసీ రివర్‌ఫ్రంట్ ఖరారు చేసింది. చారిత్రక వీరభద్రస్వామి ఆలయ సమీపంలో ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మించ తలపెట్టారు. ఆలయంలో వంద అడుగుల గాలిగోపురాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన 3డీ నమూనా కూడా విడుదలైంది. అయితే, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయం నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించడం అందరూ స్వాగతించాల్సిన విషయం.

మూసీ ప్రక్షాళన అత్యవసరం. హైదరాబాద్ నుంచి కాలుష్యం మూసీ నదిలో కలుస్తోంది. నల్గొండ వరకూ వెళ్తోంది. మూసీ కాలుష్యంతో నల్గొండ ప్రజలు చాలా బాధపడుతున్నారు. పుట్టిన ఊరి నుంచి పిల్లలను బయటకు పంపే దుస్థితి ఈ ప్రాంతంలో ఉంది. మూసీ దుర్గంధంతో నల్గొండ ప్రజలతో పాటు రాజేంద్రనగర్ ప్రజలు సైతం పెద్ద ఎత్తున తిప్పలు పడుతున్నారు. గాంధీ సరోవర్ ప్రాంతం, ఉప్పర్ పల్లి ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి మూసీ పునర్‌జీవనం చేపడుతుంటే ఇక్కడి ప్రాంత ప్రజలంతా స్వాగతం పలుకుతున్నారు. గోదావరి నుంచి 20 టీఎంసీలు తరలిస్తున్నామని... మూసీ దుస్థితి ప్రకృతి తప్పిదం కాదు, మానవ తప్పిదమని వ్యాఖ్యానించారు. దాంతోపాటు, మంచిరేవులలో, మూసీ నదీ తీరాన మచిలేశ్వర స్వామి, ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ శుభ కార్యక్రమానికి భూమిపూజ చేశారు. ఈ మందిర పునర్ నిర్మాణం దైవ సంకల్పంగా ఇక్కడ అందరూ చర్చించుకుంటున్నారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం అని ఇక్కడ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పం.

మూసీ ప్రక్షాళన చేయడమన్నది ఇప్పుడు నిత్యావసర వస్తువులకన్నా అత్యవసరం. పరీవాహక ప్రాంతాన్ని మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా, ప్రత్యేకమైన ధ్యానమందిరాలతో ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. చరిత్రను గమనించినప్పుడు నదీ పరీవాహన ప్రాంతాలు, సముద్ర తీరాల్లోని ప్రాంతాలు అభివృద్ధిని సాధించాయి. తెలంగాణ సముద్ర తీరం లేని రాష్ట్రం. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి, ఈసా నదులున్నా ఆ జలాలను సరిగా వినియోగించుకోకపోవడం వల్ల కొన్ని తరాలు నష్టపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యంతో జనజీవనం స్తంభించిపోయింది. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు ఉండే ఢిల్లీలో యమునా నది కాలుష్యమై పారుతోంది. కాలుష్యం కారణంగా సెలవులు ప్రకటించడం, పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిస్థితుల నుంచి మనం నేర్చుకోవలసిన అవసరం ఉందా లేదా. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ఒక వేదిక. మూసీ ప్రక్షాళనలో భాగంగా అత్యధిక ప్రాధాన్యత కలిగిన చార్మినార్ మక్కా మసీదు ప్రాంతంలో అద్భుతమైన మసీదును, గౌలిగూడ ప్రాంతంలో సిక్కు చరిత్ర ఉంది. స్వర్ణ దేవాలయంలాంటి దేవాలయం నిర్మాణం, ఉప్పల్ నాగోల్ ప్రాంతంలో అద్భుతమైన చర్చి నిర్మించనున్నాము. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని కొందరు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి అడ్డుకోవడం సహేతుకం కాదు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు. అలా చేస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారు. ఇక చేసే పనిలో మంచి ఉంటే, ఎన్ని విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడని మనం నమ్ముతాం. మన చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. మూసీ పరివాహకంలో మతసామరస్యానికి చిహ్నంగా ఒక మసీదు, నాగోల్ ప్రాంతంలో ఒక చర్చిని ప్రభుత్వం నిర్మించబోతుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారు. గోదావరి జలాలను తరలించి మూసీలో నిరంతరం నీరు పారేలా చర్యలు తీసుకోవడం ప్రస్తుతం ఎంతగానో అవసరం. ఇప్పుడు మానవ తప్పిదాలను సరిద్దిద్దకపోతే చరిత్ర మనల్ని ఏమాత్రం క్షమించదు. మూసీ పరివాహక ప్రజాప్రతినిధులు మూసీ ప్రక్షాళన చెయ్యాల్సిందే అని రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇస్తున్నారు. ప్రజల ఆశీర్వాదం, దేవుడి ఆశీస్సులతో మూసీ ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటే...అందుకు సహకరించాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజలుగా మన అందరిపై ఉంది.

పలుగుచెరువు మహేష్,
సీనియర్ కాంగ్రెస్ నాయకులు
రాజేంద్ర నగర్ నియోజకవర్గం.



# వేసవిలో జరభద్రం, పెరుగుతున్న కోతులు, కుక్కల దాడులు!

## వేసవి తాపానికి విలవిలలాడుతున్న మూగజీవాలు.. పెరిగిన దూకుడు.. అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక!

భానుడి భగభగలకు మనుషులే కాదు, మూగజీవాలు కూడా తల్లడిల్లిపోతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అటు కోతుల్లో, ఇటు వీధి కుక్కల్లో విపరీతమైన మార్పులకు కారణమవుతున్నాయి. మునుపటి కంటే ఇప్పుడు ఇవి మరింత దూకుడుగా వ్యవహరిస్తూ, ప్రజలపై దాడులకు దిగుతున్నాయి.

**ముఖ్య కారణాలు:**

**అధిక ఉష్ణోగ్రతలు & చికాకు:**
తీవ్రమైన ఎండల వల్ల జంతువులలో అసౌకర్యం పెరిగి, విపరీతమైన చికాకు కలుగుతుంది. ఈ సమయంలో వాటి దరిదాపుల్లోకి ఎవరు వచ్చినా తమపై దాడికి వస్తున్నారనే భావనతో అవి ఎదురుదాడి చేస్తున్నాయి.

నిర్జలీకరణ (Dehydration): బయట నీటి వనరులు ఎండిపోవడంతో జంతువులకు తగినంత నీరు అందడం లేదు. డీహైడ్రేషన్ వల్ల అవి మరింత ఉద్రేకంగా మారి, క్రూరంగా ప్రవర్తిస్తున్నాయి.

**మాతృత్వ రక్షణ:**
సాధారణంగా చాలా కుక్కలు వేసవి కాలంలోనే పిల్లలకు జన్మనిస్తాయి. ఈ సమయంలో తల్లి కుక్కలు తమ పిల్లలను కాపాడుకోవడానికి అత్యంత అప్రమత్తంగా ఉంటాయి. ఎవరైనా తెలియక వాటి దగ్గరకు వెళ్లినా, ప్రమాదంగా భావించి కరుస్తున్నాయి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

**అనవసరంగా వెళ్లవద్దు:**
వీధి కుక్కలు, కోతులు గుంపులుగా ఉన్న చోటుకు వెళ్లకపోవడం ఉత్తమం.పిల్లల పట్ల జాగ్రత్త: చిన్న పిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదు, ముఖ్యంగా కుక్కపిల్లలు ఉన్న ప్రాంతాలకు వారిని వెళ్లనివ్వద్దు.

**నీటి సౌకర్యం:**
మానవతా దృక్పథంతో ఇంటి బయట లేదా డాబాల పైన కుండల్లో నీటిని ఉంచండి. దీని వల్ల వాటి దాహం తీరి శాంతించే అవకాశం ఉంది.

**కవ్వింపు చర్యలు వద్దు:**
ఎండలో నీరసించి ఉన్న జంతువులను రాళ్లతో కొట్టడం లేదా కర్రలతో బెదిరించడం వంటివి చేస్తే అవి మరింత ప్రమాదకరంగా మారుతాయి. ఒకవేళ పొరపాటున కుక్క లేదా కోతి కరిస్తే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా గాయాన్ని సబ్బుతో కడిగి, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి యాంటీరేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాలి. అప్రమత్తతే మనకు రక్షణ....

రంగ కవిత గౌడ్ వెలుతురు
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫర్





# కోహెడ ఉన్నత పాఠశాలకు రాష్ట్ర స్థాయి గౌరవం

అబ్దుల్లాపూర్ మెట్ వెలుతురు ఏప్రిల్ 06:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం కొహెడ గ్రామం తెలంగాణ మాక్ యునైటెడ్ నే షన్స్‌లో విశేష ప్రతిభ తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలోప్ర తిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ మాక్ యునైటెడ్ నేషన్స్.కార్యక్రమంలో కోహెడ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచిందిఈకార్యక్రమాన్ని హయత్‌నగర్ ఎంపీడీవో కార్యాలయ ఆ వర ణలోని ఛాంబర్‌లో అత్యంత గౌరవప్రదంగా క్రమబద్ధంగా ఆధునిక వాతావరణంలో నిర్వహించారు కార్య క్రమం మొత్తం అంత ర్జాతీయ ప్రతినిధుల సమావేశాన్ని తలపిం చేలా విద్యార్థులు రాయల్ డెలిగేట్స్‌లా పా ల్గొనే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆకర్ష ణీయంగా సాగింది జిల్లాలోని 200 కు పైగా ప్రభుత్వఉన్నత పా ఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా 60 మంది విద్యార్థులు 60 దేశాలకు ప్రతినిధులుగా వివిధ జాతీయ అంతర్జాతీయ అంశాలపైచర్చల్లో పాల్గొని తమనాయకత్వ లక్షణాలు వేదికపై మాట్లాడేనైపుణ్యం.ఆత్మ




విశ్వా సంచాటుకున్నారు ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నుండి 13మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావ డం విశేషం కాగా అందులో ఒకే పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థు లు ఎంపిక కావడంమరింత గర్వకార ణంగా నిలిచింది ఆ అరుదైన గౌరవం కోహెడ ఉన్నత పాఠశాలకు దక్కింది మన పాఠశాల విద్యా ర్థినులు సురిచి కు మారి మరియు మదియా తబస్సుం రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపాఠ శాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకు వచ్చింది ఈ విజయానికి హెడ్మాస్టర్ శ్రీమతి తిరుపతి బాయి గారి ప్రోత్సాహంఉపాధ్యాయుల సహకా రం అ లాగే విద్యార్థుల కృషి ప్రధాన కారణాలుగానిలిచాయిఈ సందర్భంగా ప్రత్యే కంగా ప్రస్తావించాల్సిన విషయం ఏమిటంటే సోషల్ టీచర్ శ్రీ మీలావిజయ్ కుమార్ గారు ఎంతో అంకితభావంతో ముందుండి విద్యార్థు లను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణఇచ్చి హెడ్మాస్టర్ గారి అనుమతితో కార్యక్రమానికి తీసుకెళ్లిరాష్ట్ర స్థాయికి చే రేలా చేయడంలో విశేష పాత్ర పో షించారు విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం సమకాలీన అంశాలపై అవగాహన చ ర్చా నైపుణ్యం పెంపొందించడంలో ఆయన చేసిన కృషి అందరి ప్రశంసలు అందుకుంది ఈసందర్భంగా పలు వురు అధికారులు అతిథు లుఉపాధ్యాయులు శ్రీ మీలావిజయ్ కుమార్ గారిని ప్రత్యేకంగా అభినందించారు అలాగేవి ద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరి చి భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపైనిలిచి విదే శాలకు వెళ్లే స్థాయికి ఎదగాలని అతిథు లందరూఆకాంక్షించారు ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఎంఓ శ్రీ జయచంద్ర రెడ్డి రాష్ట్రస్థాయి ఫోరం నుండి జి వెంకటేశ్వర్లు ప్ర భాకర్ రెడ్డి మహిపాల్ రెడ్డి రాష్ట్రస్థాయి ఉపా ధ్య క్షులు శ్రీ మీలా విజయ్ కుమార్ జంగయ్య స్టేట్ రిసోర్స్ పర్సన్ లలితా మేడండాక్టర్ పరశురాం రమాదేవి అలాగే పలువురు సోషల్ టీచర్లు పాల్గొన్నారుమొత్తానికి ఈవిజయం విద్యార్థు లప్రతిభకు ఉపాధ్యాయుల అంకితభావానికి. పాఠశాల క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచింది సురిచి కుమారి మదియా తబస్సుం మ రి యు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు కార్యక్రమం లో కోహెడ జి ల్లా పరిషత్ పాటశాల సోషల్ టీచర్ విజయ్ కుమార్ తో పాటు విద్యార్థులు సురుచి కుమారి మరియు మదియా తపస్సు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్



- సెల్ కో కన్వీనర్ మరియు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 06:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో సోమవారం భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ మరియు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొనడం జరిగింది.బిజెపి రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి, హైదరాబాద్ పార్టీ జెండా ఆవిష్కరణ మరియు వ్యవస్థాపక నేతల స్మరణ.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంత్యోదయ సిద్ధాంతంతో సామాన్యుడి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపి కార్యకర్తగా గర్వపడుతున్నానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం



- అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం
- మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్

మంచాల వెలుతురు ఏప్రిల్ 06:

మంచాల మండలం మంచాల గ్రా మంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి లబ్ధి దారులతో మాట్లాడిన మంచాల గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి వార్డు సభ్యులు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో మాసొంత ఇంటి కల నెరవేరింది ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి గారికి గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ మాజీ ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డిగారికి స్థానిక నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు ఈసందర్భంగా గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి మాట్లాడు తూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుంది అని అన్నారు ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి గారి సహకారంతో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం అని అన్నారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డుసభ్యులు గ్యార జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు నారెడ్డి హరికృష్ణ రెడ్డి నీళ్ల కృష్ణ ముదిరాజ్ గడ్డం బాబయ్యా గడ్డం మహే ష్ రావుల ఆనంద్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులుపాల్గొన్నారు

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 06:

సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు నిజాంపేట నిజాంపేట సర్కిల్లోని నిజాంపేట హనుమాన్ టెంపుల్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదుల పైన పండిట్ దీన్ దయాల్ ప్రవచించిన ఏకాదత్మ మానవతావాదం అనే సిద్ధాంతంతో మొదటిసారి లోకసభలో రెండు సీట్లతో ప్రస్థానం ప్రారంభించి దేశంలో అత్యధికంగా పార్లమెంటు స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న పార్టీ బిజెపి అని నేషన్ ఫస్ట్ పర్సన్ నెక్స్ట్ జాతీయ వాదం అనే నినాదంతో జన సంఘంగా ప్రస్థానాన్ని ప్రారంభించి దేశంలోని అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ తర్వాత 1980 ఏప్రిల్ 6 అటల్ బిహారీ వాజ్పేయి , లాల్ కృష్ణ అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా రూపాంతరం చెందిందని ఈ 46 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ సోమవారం ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగినటువంటి రాజకీయ పార్టీగా బిజెపి ఉందని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని పార్టీ చాటి చెబుతుందని రాబోయే రోజులలో తెలంగాణలో కాషాయ జెండా ప్రభుత్వం ఏర్పడుతుందని బిజెపి అంటే హిందువుల పార్టీ అని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ముస్లిం సోదరీమణులకి చెంపపెట్టుగా ఉన్న త్రిబుల్ తలాక్ తో పాటుగా అనేక సంక్షేమ పథకాలు ముస్లింలకి, క్రిస్టియన్స్ కి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు అలాగే బిజెపి అన్ని కులాలకు అన్ని మతాలకు సమానమైన అవకాశాలను ఇస్తున్నటువంటి ఏకైక పార్టీ అని భారతదేశంలో ఉంటూ భారతదేశాన్ని ద్వేషించే ఏ మతానికి సంబంధించినటువంటి వ్యక్తినైనా బిజెపి వ్యతిరేకిస్తుందని దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తినైనా స్వాగతిస్తుందని నేషన్ ఫస్ట్ అనే మంత్రంతో ప్రజలకు సేవ చేసే పార్టీ అని పార్టీ నుండి ఏమి ఆశించకుండా కార్యకర్తల జేబులోనుండి డబ్బులు పెట్టుకొని పార్టీ కోసం పనిచేసే ఏకైక కార్యకర్తలు ఉన్న రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీని మరియు కార్యకర్తలను అందరూ కాపాడుకోవాలని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు , సచిన్ , సుమన్ రావు,రచ్చ చక్రధర్, ఎన్ ఆర్ కే ముదిరాజ్ ,వెంకటేష్ ముదిరాజ్, సతీష్ కృష్ణ, కౌశిక్ నాయుడు, పాండు, అప్పారావు గారు, కూన ప్రసాద్,ఈశ్వరరావు, శ్రీకాంత్ , సత్యనారాయణ, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటుగా బిజెపి సానుభూతిపరులు పాల్గొన్నారు

## పేదవారి సొంతింటి కలను నెర వేర్చిన మహోన్నత నాయకుడు కేసీఆర్

- ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 06:

జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి బహదూర్ పల్లిలోని 2 బీహెచ్కే ఇళ్ల సముదాయంను ఆదివారం సాయంత్రం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేర్చేందుకు విలువైన ప్రభుత్వ భూములను కేటాయింప చేసి విశాలవంతమైన రెండు పడక గదులను నిర్మింప చేసి పేదవాడి ఆత్మగౌరవాన్ని చాటేలా వారి సొంతింటి కలను నెరవేర్చిన మహోన్నత




నాయకులు కేసీఆర్ గారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఇప్పటికే విద్యుత్ మీటర్ల, ఆస్తి పన్ను, మంజీరా నీటి సరఫరా వంటి ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిస్తూ పరిష్కరిస్తున్నామని రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలోని లబ్ధిదారులంతా ఒక తాటిపై ఉన్నట్లయితే అభివృద్ధి సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మా రావు, మాజీ కౌన్సిలర్లు సగ్గిడి శ్రీనివాస్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సగ్గిడి క్రిష్ణ, కొమురయ్య యాదవ్, నాయకులు శ్యామ్, ద్వారక్, నర్సింగ్ రావు, జనార్ధన్, శ్రీకాంత్, శ్రవణ్, సద్దాం, 2బిహేచ్కే సొసైటీ సభ్యులు ప్రసాద్, దేవ కుమార్, ముస్తఫా, జహంగీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 56 ఫిర్యాదులు

రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 06:

రంగారెడ్డి జిల్లాలో ప్రజావాణిన్ని అధికారులు నిర్వహించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఈ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా 56 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణకు సంబంధించిన గ్రామ సభలు

- అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 06:

రంగారెడ్డిలోని చేవెళ్ళ డివిజన్, షాబాద్ మండల పరిధిలోని సోమవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రారెడ్డి గ్రామసభలను నిర్వహించారు. 5 గ్రామాలలో (1) మంచన్‌పల్లి, 2) ధర్మర్లపల్లి, 3) పెద్దవేడు, 4) హైతాబాద్5) సోలిపేట) రేడియల్ రోడ్ 2 కోసం భూసేకరణకు సంబంధించిన పునరావాస (R&R) పథకం నిమిత్తం గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భూమిని కోల్పోయిన రైతులతో మాట్లాడి, రేడియల్ రోడ్ ప్రాజెక్ట్ వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. వీరిలో చాలా మంది రైతులు సానుకూలంగా స్పందించినప్పటికీ, మెరుగైన నష్టపరిహారం కోసం డిమాండ్ చేస్తున్నారు.

## నారాయణ స్కూల్‌పై ఆరోపణల వెల్లువ

- తల్లిదండ్రులపై బలవంతపు భారం!"
- "నిబంధనలు గాలికొదిలిన స్కూల్స్: ఫీజులు, బుక్స్ పేరుతో లూటీ!"

కాప్రా, ఏప్రిల్ 6 వెలుతురు:

ఈసీఐఎల్ పరిధిలోని నారాయణ స్కూల్‌పై తల్లి దండ్రులు తీవ్రమైన ఆరోపణలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, స్కూల్ యాజమాన్యం వాటిని పట్టించుకోకుండా స్వేచ్ఛగా వ్యవహరిస్తోందని వారు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా బుక్స్, యూనిఫార్మ్స్, ఫీజుల విషయంలో జరుగుతున్న అక్రమాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తల్లిదండ్రుల వాదన ప్రకారం, స్కూల్ పేరు ముద్రించిన నోట్‌బుక్స్, టెక్స్ట్ బుక్స్‌ను మార్కెట్ ధరలకంటే అధికంగా విక్రయిస్తున్నారు. ఇవి బయట దొరకకుండా చేసి, తప్పనిసరిగా స్కూల్ ద్వారానే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో అధికారులచే సీజ్ చర్యలు జరిగినప్పటికీ, ఈ అక్రమ వ్యాపారం యథావిధిగా కొనసాగుతుండడం గమనార్హం. అదే విధంగా, యూనిఫార్మ్స్ విషయంలో



కూడా స్కూల్ యాజమాన్యం ఏకపక్ష విధానం అనుసరిస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. నిర్దిష్ట దుకాణాల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని బలవంతం చేయడం వల్ల అదనపు ఆర్థిక భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫీజుల విషయంలో కూడా పారదర్శకత లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. వివిధ పేర్లతో అధిక మొత్తాలు వసూలు చేస్తుండటంతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఈ అంశంపై విద్యార్థి, యువజన సంఘాలు కూడా స్పందించాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ ప్రతినిధులు సత్య ప్రసాద్, ధర్మేంద్ర ఈ ఘటనను ఖండిస్తూ, ప్రైవేట్ స్కూల్స్ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా, సమీపంలోని మరికొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఇదే తరహా అక్రమాలు జరుగుతున్నాయన్న సమాచారం బయటకు రావడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మరింత పెరిగింది.ఈ ఆరోపణలపై స్పందించిన స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల,తాను కేవలం ఉద్యోగి మాత్రమేనని, ఈ విషయాలు యాజమాన్యం పరిధిలోకి వస్తాయని తెలిపారు. అయితే తల్లిదండ్రుల సమస్యల పరిష్కారానికి తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు.

**తల్లిదండ్రుల ప్రధాన డిమాండ్లు:**

ఎంఈఓ, డీఈఓ అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలి ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలి నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి తల్లిదండ్రులు, విద్యార్థులకు న్యాయం చేయాలి

ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందా లేదా అన్నది ఆసక్తిగా మారింది.

## లార్వా నిర్మూలనకు ఆయిల్ బాల్స్ విడుదల

- దోమల నియంత్రణపై కఠిన చర్యలు ప్రతి శుక్రవారం"డ్రైడే" పాటించాలి : కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి పిలుపు

కాప్రా, ఏప్రిల్ 06 వెలుతురు:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో దోమల నివారణకు కాప్రా సర్కిల్‌లో అధికారులు విస్తృత చర్యలు చేపట్టారు. మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగం సిబ్బంది పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా దోమల పెరుగుదలకు కారణమయ్యే నిల్వ నీటి గుంతలు, ఓపెన్ సోర్సులు, నాలాలు, కుంటలు వంటి ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ విడుదల చేశారు. అదేవిధంగా క్రిమిసంహారక మందుల స్ప్రే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సాయంత్రం వేళల్లో ఫాగింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.ఎంటమాలజీ ఏఈ డి. రమేష్ మాట్లాడుతూ, రాంబాగ్ అపార్ట్మెంట్‌లోని సుమారు 120 ఫ్లాట్ల నివాసితులకు దోమల లైఫ్ సైకిల్, లార్వా, ప్యూప దశలు మరియు దోమల






ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. వంపుగూడ కాలనీలో నిల్వ నీరు, అలాగే రాంబాగ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ సెప్టిక్ ట్యాంకులు దోమల విస్తరణకు ప్రధాన కారణమని గుర్తించి, వాటిపై ఎమ్మెల్వో ఆయిల్ స్ప్రే చేయడం జరిగింది.ఈ చర్యల ప్రభావం సాకేత్, మిథిలా, లక్ష్మీనగర్, శాంతి విల్లా, బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాలపై కూడా పడనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే రాంబాగ్ అపార్ట్మెంట్‌లో కవర్ చేయని సెప్టిక్ ట్యాంకులు, మ్యాన్‌హోల్స్ గుర్తించి వాటిపై ప్రత్యేకంగా క్రిమిసంహారక మందులు మరియు ఆయిల్ స్ప్రే చేశారు.ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు, నివాసితులకు దోమల నివారణ చర్యలపై సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, ఎంటమాలజీ ఏఈ డి. రమేష్, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఇన్‌సెక్ట్ కలెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి మాట్లాడుతూ, ప్రజలు వ్యక్తిగత బాధ్యతతో తమ పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించడం ద్వారా దోమల పెరుగుదలను నియంత్రించవచ్చని తెలిపారు. దోమల కాటుకు గురికాకుండా దోమతెరలు వంటి రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దోమల నివారణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, అందరూ కలిసి పని చేస్తేనే పూర్తిస్థాయిలో ఫలితాలు సాధ్యమవుతాయని కాప్రా డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు.

## గుండాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావన దినోత్సవం



**గుండాల ఏప్రిల్ 6(వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పింగిలి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు గంగాపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విజయ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశ అభివృద్ధికి పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త నిరంతరం ఒక సైనికుడిలా పనిచేయాలని కోరారు మండలంలో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఉపఅధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, వెంపటి సురేష్, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు సింగారం సోమరాజు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ దివాకర్ రెడ్డి, కాలి శ్రీను, ప్రశాంత్, గోపాల్,మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామ లింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ కు సన్మానం



**మోత్కూర్, ఏప్రిల్ 6,(వెలుతురు న్యూస్ ):**

మోత్కూర్ మున్సిపాలిటీ లో శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ పక్షాన చైర్మన్ గుండగోని రామ చంద్రు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరిని ఘనంగా సన్మానించారు.శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బయ్యని రాజు, బుర్ర కృష్ణ, బందెల రవి, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రణదీవే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు నిర్మించాలి.



- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొరిగె సోములు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 06:**

భారత కార్మిక ఉద్యమ నాయకుడు బిటి రణదీవే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోరిగె సోములు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు మండల కార్యాలయంలో భారత కార్మిక ఉద్యమ నాయకులు ,సిఐటియు మొదటి అఖిలభారత అధ్యక్షులు బిటి రణదీవే 36వ వర్ధంతి సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి చిత్రపటానికి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల జీవితాలతో ఆటలాడుతోందని ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్లు అమలవుతున్నాయని కార్మికులపై పెను భారాలు మోపుతున్నాయని అన్నారు. చేసిన పనికి కనీస వేతనాలు రాకుండా, సంఘాలు పెట్టుకోకుండా పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఎర్రతివాచీలు పరుస్తుందని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక లోకమంతా రోడ్లమీద కొచ్చి సమ్మె నిర్వహించి నిరసన తెలిపిన ప్రభుత్వంలో చలనం లేదని కార్మిక వ్యతిరేక చట్టాలపై స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీటీ రణదీవే స్ఫూర్తితో క్షేత్ర స్థాయిలో కార్మికులను ఏకం చేసి సిఐటియు పోరాడుతుందని ఈ పోరాటంలో కార్మికులంతా కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, భావాన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య,ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల సెక్రటరీ కార్యదర్శి బడుగు



- **సైదులు ని పరామర్శించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**

మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల కార్యదర్శి బడుగు సైదులు గారి తండ్రి బడుగు యాదగిరి గారి అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తు వారి యొక్క కుటుంబాన్ని చౌటుప్పల్ లోని ఆయన నివాసంలో పరామర్శించిన అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కన్వీనర్ జాజుల లింగంగౌడ్ నివాళులర్పించారు. వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బోల్లపెల్లి స్వామి ఉన్నారు.

# సరూర్ నగర్ హైస్కూల్‌కు ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్

- **సికింద్రాబాద్ వారు 2 లక్షల విలువగల డ్యూయల్ డెస్క్‌ల వితరణ**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**





ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్, సికింద్రాబాద్ వారు రెండు లక్షల విలువగల 50 స్టీల్ డ్యూయల్ డెస్క్ బెంచీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సరూర్ నగర్ విద్యార్థుల కోసం ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు బూరుగు నాగ శ్రీధర్, సిరీస్ జవ్వాజి, బూరుగు శ్రీ నగేష్, శ్రీనివాస్ సాలికే, రవళి సోమ, ధీరజ్ సరూర్ నగర్ పాఠశాలకు విచ్చేసి విద్యార్థుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు కె. రాములుకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు సూర్యపల్లి ఉమాదేవి, ఎంఇఓ బాసునాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సత్తయ్య, నారాయణ, బాలనరేందర్, కవిత, రాధ, శోభ, వెంకటేశ్, రోజ, భాగ్యమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బూరుగు నాగ శ్రీధర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మీరు చదువుకుంటున్న పాఠశాలకు సమాజ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ బెంచీలు మీ తర్వాత వచ్చే మీ తమ్ముళ్ళు చెల్లెళ్ళకు ఉపయోగపడేటట్లు వీటిని కాపాడుకోవాలని విద్యార్థులకు తెలిపారు.

## ఐదు లక్షల సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలి: విక్రమ్ గౌడ్

- **కులవృత్తులు చేసుకునే వారికి ఉచిత మోపెడ్లు అందించాలని శ్రీకాంత్ గౌడ్ ను కోరారు**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**



తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే ₹5 లక్షల సబ్సిడి రుణాలను మంజూరు చేయాలని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కోరిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్*

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 శాతం జనాభా బీసీలదే అని, రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా కృషి చేస్తున్నది కూడా బీసీ వర్గాలేనని పేర్కొన్నారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలోనూ, రాష్ట్రంలో ప్రజలందరికీ ఉత్పత్తి కులాల ద్వారా సేవ చేసేది కేవలం బీసీ కులాలే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు సరైన విధంగా మంజూరు కాకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని విమర్శించారు.
రాష్ట్రంలో కులవృత్తులే ఆధారంగా బతికే కుటుంబాలకు ఉచిత మోటార్ సైకిళ్ళు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని కోరారు
ఈ పరిస్థితి కొనసాగితే బీసీ కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
రాష్ట్రాన్ని "నంబర్ వన్"గా తీర్చిదిద్దాలంటే ముందుగా బీసీ వర్గాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు
అందుకోసం బీసీ కార్పొరేషన్ చైర్మన్ తక్షణ చర్యలు తీసుకుని ₹5 లక్షల సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు.
బీసీ యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ఈ రుణాలు కీలకమని, ప్రభుత్వం ఈ విషయంలో ఆలస్యం చేయకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు
కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు ఇంద్రం, కిరణ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## దళిత బంధు నిధులను విడుదల చేయాలని కలెక్టర్ కు వినతి .



**మోత్కూర్, ఏప్రిల్ 6,(వెలుతురు న్యూస్ ):**

మోత్కూర్ మరియు అడ్డగూడూర్ మండలాల రెండవ విడత దళిత బంధులో భాగంగా లబ్దిదారుల ఖాతాలో ఉన్న 3 లక్షలతో పాటు మిగతా 7 లక్షలు డబ్బులు కలిపి వెంటనే గ్రౌండింగ్ చేసి లబ్దిదారులకు అందచేయ్యాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారికి లబ్దిదారులతో కలసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిపల్లపల్లి మహేంద్రనాథ్ గారు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ గారు వినతిపత్రం అందచేసి బాధితుల గోడు వివరించాగానే స్పందించిన కలెక్టర్ గారు ED గారిని వెంటనే గ్రౌండింగ్ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో దళిత బంధు లబిదారులు చెడిపల్లి రఘుపతి,బంగారయ్య, అంజయ్య, మహేందర్ కూరెళ్ళ రమేష్, బాలెంల నరేందర్, జిల్లా శివాజీ, జక్కుల గిరి,ఇటీకాల సుధాకర్,కూరెళ్ళ మహేష్, కూరెళ్ళ నాగరాజు,రుద్రపల్లి గణేష్, బండి వెంకన్న, సూరారం రాజు,ముక్కెర్ల రమేష్,మెంట ఎల్లయ్య,చెడిపెల్లి ఆనంద్, కడియం స్వామి, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలి

- **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెలుతురు ఏప్రిల్ 06:**



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ చంద్రావతి తో కలిసి కలెక్టరు (177) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బూస్టర్ వద్ద నెలకొన్న సమస్య



- **పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**

హిమాయత్ నగర్ డివిజన్ లోని విటల్ వాడి లో మంచినీటి బూస్టర్ మూత విరిగిపోవడంతో అక్కడ వాహనదారులకు ఇబ్బంది కలుగుతున్న సంగతి తెలుసుకొని డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేశారు. సమస్య పరిష్కారం కోసం మహాలక్ష్మి రామన్ గౌడ్ వెంటనే అధికారులతో మాట్లాడి ఆ మూతను మరమత్తు చేయించి ప్రజల ఇబ్బందులను తొలగించడానికి కృషి చేశారు.. ఈ పని పూర్తి చేసినందుకు డివిజన్ వాసులు మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సుబ్బయ్య, కాంగ్రెస్ నాయకులు జి రామన్ గౌడ్, ప్రియ రాజ్, సందీప్, శేఖర్, చంద్ర సేన్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**చౌటుప్పల్ వెలుతురు ఏప్రిల్ 06:**



భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం రోజున 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండాను మున్సిపల్ కార్యాలయంలో ఎగరవేశారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పార్టీ స్థాపించి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ యొక్క మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు పంపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు దిండు భాస్కర్ 2వ వార్డ్ కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య 6 వ కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి 18వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి నల్ల అంజయ్య యాదవ్ కాసుల వెంకటేశం గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య యాదవ్ గోషిక పురుషోత్తం వరగంటి భాను ప్రకాష్ వంగాల రాము గుండెబోయిన వేణు కానుగు కొండల్ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి మార్గం స్వామి కాసోజు కనకాచారి గోషిక ధనుంజయ గోశిక భావన బుషి కానుగు శేఖర్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా చిరుతల రామాయణం సాంస్కృతిక ప్రదర్శన..

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 06:**



అపర భద్రాద్రి ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చిరుతల రామాయణం సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రంగస్థలం కళాకారుల అసోసియేషన్ జిల్లా శాఖ , ఇల్లంతకుంట, జమ్మికుంట మండల శాఖ , గురువు కోడూరు తిరుపతి ,తెలంగాణ రంగస్థలం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన చిరుతల రామాయణ కార్యక్రమం మల్యాల గ్రామ కళాకారులచే గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. చివరి రోజు ఆహ్లాదకరంగా ఆంజనేయుడు లంకకు బయలుదేరూ సన్నివేశాలతో రావణువధ జరిగే సన్నివేశం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలం కళాకారుల అసోసియేషన్ జిల్లా కోశాధికారి నలగోని రమేష్, శంకరపట్నం మండల అధ్యక్షుడు దొంగల రాజయ్య, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు కోడూరు రవీందర్, వివిధ గ్రామాల కళాకారులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణ ఇతర కారణాలతో మహనీయుల విగ్రహాలను తొలగించకండి



- తప్పనిసరైతే రాజకీయ నాయకులవి తొలగించండి
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి మరియు అధికారులకు విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ వెలుతురు ఏప్రిల్ 06:**

మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ అధికంగా ఉందని రోడ్డు విస్తరణలో భాగంగా సాగర్ రోడ్డులో గల మహనీయుల విగ్రహాలను తొలగించవద్దని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారికి మరియు అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ ఇతర కారణాలతో మహనీయుల విగ్రహాలను తొలగించడం అంటే వారి యొక్క ఆశయాలను మనం సమాధి చేయడమే అవుతుందన్నారు. తప్పనిసరైతే మహనీయులు,చారిత్రక నేపథ్యం ఉన్న విగ్రహాలను ఉంచి రాజకీయ నాయకుల విగ్రహాలను తొలగించండి అని లింగంగౌడ్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ గారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, దోనేటి శేఖర్ నక్క నాగరాజు మహేష్ వంశీ బొమ్మ కంటి హరి శ్రీనివాస్ యాదవ్ రాంబాబు అంజి యాదవ్ సతీష్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# బెల్ట్ షాపు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మోత్కూర్, ఏప్రిల్ 6,(వెలుతురు న్యూస్ ):**



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎక్సైజ్ ఆఫీస్ ముందు బెల్ట్ షాప్ నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ గుండాల మండల కేంద్రానికి చెందిన మహిళలు విద్యార్థి రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. మండల కేంద్రంలో పలువురు బెల్ట్ షాపు నిర్వహిస్తూ అమాయకమైనటువంటి జనాలను మద్యానికి బానిస చేస్తున్నారని మా భర్తల మరియు బిడ్డల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, చేసిన కష్టం మొత్తం బెల్ట్ షాపులకు దార దత్తం చేస్తున్నారని విసుగు చెందిన కొందరు మహిళలు ఎక్సైజ్ ఆఫీస్ ని ఆశ్రయించి మాకు తగు న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు. బెల్ట్ షాపులు నిర్వహించే ప్రతి ఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులని కోరారు.ధర్నాలో విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ మరియు మహిళలు పాల్గొన్నారు.

# సీతారాంపురం లోవైద్య ఆరోగ్య శిబిరం

- ప్రారంభించిన సర్పంచ్ కాళీ పద్మ

**గుండాల, ఏప్రిల్ 6 (వెలుతురు):**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గుండాల మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ కాళీ పద్మా వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు బిపి షుగర్ రక్త పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో సుమారుగా 70 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని అందులో 15 మంది రక్త నమోనా పరీక్షలు చేయించుకున్నారని అన్నారు.

గ్రామ ప్రజలకు వివిధ రకాల వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అవసరమైన మందులు అందించ మనీ అన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించి సూచనలు పొందారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాళీ పద్మ వెంకన్న వార్డు సభ్యులు చిలుకూరి మోహన్, వైద్య సిబ్బంది మరియు ఏఎన్ఎం , ఆశా వర్కర్లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మోత్కూర్, ఏప్రిల్ 6,(వెలుతురు న్యూస్ ):**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు చాడా మంజుల రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటితో 46 సం. రాలు పూర్తిచేసుకుని విజయవంతంగా 47వ వసంతంలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. బిజెపి 1980 ఏప్రిల్ 6న ఆ రోజున ఉన్నటువంటి నాయకులు అటల్ బీహార్ వాజ్పేయి గారి అధ్యక్షతన ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతంగా, అంత్యోదయ స్ఫూర్తిగా, దేశమే ప్రథమము అనే లక్ష్యం తోటి ఈ పార్టీ స్థాపించబడిందని, ఇద్దరు ఎంపీలతో ప్రారంభమై నేడు దేశంలోని సుమారు 22 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని అదేవిధంగా నేడు సుమారు 15 కోట్ల మంది సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని తెలిపారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి గత 12 సంవత్సరాల కాలంలో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తుందని" సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ "అనే అభివృద్ధి మంత్రం తోటి దేశంలోని ప్రతి పల్లె, ప్రతి గడప అభివృద్ధి చెందే విధంసహకారంతోటి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య ,పట్టణ నాయకులు సజ్జన మనోహర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్యపు సత్యనారాయణ, ఎడ్లరాము, రాధారపు మల్లేశం,గుంటి సతీష్, గొడుగు చంద్రమౌళి, మధు సోమేశ్వరి, వారాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 06:**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో మరియు సూరారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నకరికల్ నియోజకవర్గం ఇన్చార్జి నకరకంటి మొగులయ్య పాల్గొని రామన్నపేటలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే సూరారంలో మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ ఆరో తారీఖున ఆవిర్భవించడం జరిగింది. అప్పటి జాతి అధ్యక్షులు మాన్యశ్రీ అటల్ బీహార్ వాజ్ పేయ్ పర్యటించి పార్టీ అభివృద్ధి కోసం పని చేయడం జరిగింది. దేశంలో పార్టీ విస్తరణ కోసం మరియు లాల్ కృష్ణ అద్వాని విస్తృతంగా దేశ పర్యటన చేసి రథయాత్రలు నిర్వహించి దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు కృషి చేయడం జరిగింది. ప్రస్తుతం దేశంలో అత్యధిక మెజార్టీతో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం జరిగింది. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం స్థిరమైన మరియు సమర్థవంతమైన పరిపాలన సాగిస్తూ మచ్చలేని నాయకుడిగా నరేంద్ర మోడీ పేరు ప్రతిష్ఠలు తీసుకురావడం కోసం జరిగింది. దేశంలో ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తూ ప్రపంచ దేశాలతో అభివృద్ధి పథంలో ముందుకు పోతూ ప్రపంచ దేశాలలో పోటీ పడుతుంది. అందులో భాగంగా భారతదేశంలో అతి పెద్ద పార్టీగా బిజెపిని ఆవిర్భవించి పార్టీ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలు సైనికులుగా నిలబడి పార్టీ నీ గెలిపించాలని కోరారు. అలాగే సూరారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ లోకి పెద్ద ఎత్తున యువత చేరిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ బీజేపీ జిల్లా నాయకులు దోగుపర్తి సుభాష్, మద్దూరి ప్రభాకర్ రావు, కట్ట యాదయ్య, గోపగోని ధర్మరాజు, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లపు దుర్గయ్య యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి శివకుమార్ చారి ఉపాధ్యక్షులు కంభంపట్టి శివరంజన్, బట్టే రమేష్, కోశాధికారి గురుకు జ్యోతి కార్యదర్శులు రేపాక లింగస్వామి, బందెల సంజీవ, బతుక నరేష్ కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన నరేష్, కేసీడీ నవీన్ సీనియర్ నాయకులు గట్కు శ్రీను, మద్దెలపూరి ఐలయ్య, గురుకు సైదులు, నకిరేకంటి శ్రీను, సుర్వి హరిబాబు, రేపక యాదయ్య శక్తి కేంద్రం ఇంచార్జులు బోనగిరి వెంకటేశం, మచ్చ మహేష్, బెల్లి లింగస్వామి, ఎన్నం భాస్కర్, యెన్నం రాజు, బాత్క సైదులు, డాకోజి నాగరాజు, కంచి రమేష్, తిరుమల మల్లేష్, మోటే సుదీర్, చిన్నపాక స్వామి, దావునూరి అజయ్, అవుల నర్సింగ్ ,దోమల గణేష్, కేసీడీ నవీన్, మునుకుంట్ల వెంకన్న, కొతోజు సాయి, బందెల పవన్, గోసుల మధు, దోమల నాగరాజు, దంతాల నవీన్, బకతట్ల పరిశీ, జినుకల మచ్చగిరి, పొలబోయిన కార్తీక్, పొలబోయిన కరుణాకర్, పోలవేన నరేష్, భూమ మచ్చ గిరి, జినుకల నరేష్, దంతాల శివ, దాసరి నాగరాజు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ల రద్దుకై పోరాటాలకు సిద్ధం కండి

- చేనేత కార్మికులకు
- తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్ పిలుపు

**మోత్కూర్, ఏప్రిల్ 6,(వెలుతురు న్యూస్ ):**



టెండర్లు రద్దు చేసి టెస్కో నుండే గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఏక రూప దుస్తులు, దుప్పట్లు, తువ్వాళ్ళు కొనుగోలు చేయాలని, టెండర్లు రద్దు చేయక పోతే ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాష్ట్ర విద్యా శాఖ 202627 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేయాలని 105.54 కోట్ల రూపాయల ఆర్డర్ ను ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో కు ఇచ్చింది. ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోని టెస్కోకు షాక్ ఇచ్చి ప్రయివేట్ వ్యక్తుల దగ్గర కొనుగోలు చేయుటకు విద్యా శాఖ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల ఉపాధిని ఊడగొట్టి ,393 చేనేత పారిశ్రామిక సహకార సంఘాలలో పని చేస్తున్న వేలాది చేనేత కార్మికుల పొట్ట కొట్టి నడి బజార్లో పడేయడమే అని ఆయన అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల కోసమే పని చేయాలని, వారికి ఉపాధి కల్పించాల్సింది పోయి ఉన్న ఉపాధిని తీసివేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.ప్రభుత్వం తమ భాధ్యత మర్చిపోతే ఉద్యమాలు పోరాటం ద్వారా గుర్తు చేయాల్సిన బాధ్యత చేనేత కార్మికులు, చేనేత పరిశ్రమ శ్రేయోభిలాషుల మీద ఉన్నదని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ టెస్కో నుండి కొనుగోలు చేయకుండా అడ్డదారిన ప్రవేశ పెట్టిన టెండర్ల విధానానికి వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని చేనేత సోదర సోదరీమణులకు విజ్ఞప్తి చేశారు.త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం చేయాల్సిన డిపాజిట్ పది నెలల నుండి చేయడం లేదని అలాగే నేతన్న భీమా పథకంలో టెస్కో నుండి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియో రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని తెలిపారు.ఎవరో వస్తారని ఏదో చేస్తారని భ్రమలో ఉండకుండా కార్మికులు తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఇచ్చే పిలుపు అందుకుని ఉద్యమానికి ఉద్యుక్తులవ్వాలని పిలుపును ఇచ్చారు.

ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర కార్యదర్శి శ్రీ ముషం నరహరి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కూరపాటి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ పసునూరి యాదయ్య గారలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన మోత్కూరు విద్యార్థులు

**మోత్కూర్, ఏప్రిల్ 6,(వెలుతురు న్యూస్ ):**




ఈనెల 5వ తేదీ ఆదివారం నాడు భువనగిరి శ్రీ ప్రశాంతి నికేతన్ స్కూల్ ఆవరణలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు మోత్కూర్ లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొని గోల్డ్ ,సిల్వర్,బ్రాంజి మెడల్స్ సాధించారని కరాటే సీనియర్ మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు.

15 సంవత్సరాలు లోపు అమ్మాయిల బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో నిమ్మల సాక్షి గోల్డ్ మెడల్ సాధించినది .డి శివప్రసన సిల్వర్ మెడల్ సాధించినది .12 సంవత్సరాల లోపు అమ్మాయిల బ్లాక్ బెల్ట్ కటావిభాగంలో ఎం. అద్వైత గోల్డ్, ఎన్ సోనాక్షి సిల్వర్ మెడల్ , ఏ .సిరివెన్నెల బ్రాంజి మెడల్స్ సాధించినారు. 12 సంవత్సరాలు లోపు బ్లాక్ బెల్ట్ అబ్బాయిల కటా విభాగంలో బి. శ్రీమాన్ గోల్డ్, బి శ్రీరామ్ సిల్వర్ ,కే. శ్రేయాన్స్ బ్రాంజి మెడల్ సాధించినారు. 15 సంవత్సరాల లోపు అమ్మాయిల బ్రౌన్ బెల్టు కటా విభాగంలో ఎం .విమల శ్రీ గోల్డ్ మెడల్ సాధించినది. 12 సంవత్సరాల లోపు బ్రౌన్ బెల్టు అమ్మాయిల కటావిభాగంలో బి .శ్రీ లలిత గోల్డ్ ,పి.అభిశ్రీ బ్రాంజ్ మెడల్ సాధించినారు .12 సంవత్సరాల లోపు బాలుర బ్రౌన్ బెల్ట్ కటావిభాగంలో కే శివకృష్ణ గోల్డ్ మెడల్ సాధించినాడు .అలాగే పర్పుల్ బెల్టు కటావిభాగంలో ఏ .ప్రేమ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినాడు. బ్లూ బెల్ట్ కటా విభాగంలో ఏ .అంజిత్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినాడు. బ్లాక్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో బి .రేణు శ్రీ గోల్డ్ మెడల్ సాధించినది. వైట్ బెల్ట్ కటావిభాగంలో ఆర్ .చరణ్ గోల్డ్ మెడల్ ఆర్. యశ్వంత్ బ్రాంజి మెడల్ సాధించారని వెంకట్ తెలిపారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ఇండియ గ్రాండ్ మాస్టర్ పి .బాలరాజు ,ఆయా పాఠశాలల కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ కనుక రాజు ,పురుగుల శీను, పోచం మచ్చేందర్ ,పుల్కరం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 06:**



మండల కేంద్రంలో బిజెపి పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నె కంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతు శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై

దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ స్ఫూర్తితో సబ్ కా సాద్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ నినాదమే విధానంగా అటల్ జి అద్వానీ జి తదితర అగ్ర నేతల మార్గదర్శనంతో భారతప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భరతమాత కీర్తి శిఖరాలను దిగంతాలకు వ్యాప్తి చేసే యజ్ఞంలో భాగమైన బిజెపి కార్యకర్తలకు,అభిమానులు,మద్దతుదారుకు

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మదూరి ప్రభాకర్ రావు, కట్కూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, కూనూరు సుధాకర్, ఏలూరు రవి, యాదసు లక్ష్మణ్, గుండాల అంజయ్య, యాదాసు లక్ష్మణ్, కొడారి వెంకటేష్ యాదవ్, గుంటోజు కృష్ణమాచారి, అక్కినపల్లి సైదులు, నడిగోటి సైదులు, మందడి శ్రీధర్ రెడ్డి, శుభకోటి శశి, కృష్ణమాచారి, కర్నాటి నరేష్, వడ్డేపల్లి అంబదాస్, దావునూరి గురిగి బీరప్ప, మోటే బీరప్ప, గొరిగే బాలకృష్ణ ,అజయ్, కానుకుర్తి అంజయ్య, వడ్డేపల్లి అంబదాస్, ఏరువా సాయి, కట్కూరి అరవింద్, కన్నెగంటి వేణుమాధ వ్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 06:**

మండల కేంద్రంలో బిజెపి పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నె కంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతు శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై

దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ స్ఫూర్తితో సబ్ కా సాద్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదమే విధానంగా అటల్ జి అద్వానీ జి తదితర అగ్రనేతల మార్గదర్శనంతో భారతప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భరతమాత కీర్తి శిఖరాలను దిగంతాలకు వ్యాప్తి చేసే యజ్ఞంలో భాగమైన బిజెపి కార్యకర్తలకు,అభిమానులు,మద్దతుదారుకు

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మదూరి ప్రభాకర్ రావు, కట్కూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, కూనూరు సుధాకర్, ఏలూరు రవి, యాదసు లక్ష్మణ్, గుండాల అంజయ్య, యాదాసు లక్ష్మణ్, కొడారి వెంకటేష్ యాదవ్, గుంటోజు కృష్ణమాచారి, అక్కినపల్లి సైదులు, నడిగోటి సైదులు, మందడి శ్రీధర్ రెడ్డి, శుభకోటి శశి, కృష్ణమాచారి, కర్నాటి నరేష్, వడ్డేపల్లి అంబదాస్, దావునూరి గురిగి బీరప్ప, మోటే బీరప్ప, గొరిగే బాలకృష్ణ ,అజయ్, కానుకుర్తి అంజయ్య, వడ్డేపల్లి అంబదాస్, ఏరువా సాయి, కట్కూరి అరవింద్, కన్నెగంటి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడల్స్ సాధించిన విద్యార్థి, విద్యార్థులకు అభినందనలు

- తెలిపిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 06:**

గ్రామం ఇంద్రపాలానగరం జిల్లా జడ్పీ హెచ్ఎస్ విద్యార్థిని లు 542026 నాడు భువనగిరి లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలో పాల్గొన్నారు. వీరిలో 8 వ తరగతి విద్యార్థినులు లయ, శిరీష లు 2 గోల్డ్ మెడల్స్ సాధించగా 9వ తరగతి విద్యార్థినులు దేవిక, ఇందు, ప్రత్యుష లు 3 సిల్వర్ మెడల్స్ సాధించారు.5 గురువిద్యార్థినులు బ్రాంజ్ మెడల్స్ సాధించి తమ సత్తాను చాటారు. విజయం సాధించిన విద్యార్థినులను గ్రామ పెద్ద సర్పంచ్ గర్దాస్ విక్రమ్ విద్యార్థినులను అభినందించి మెడల్స్ ను మరియు ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. శేఖర్, ఏ ఏ పి సి చైర్మన్ మమత, కరాటే కోచ్ లు అప్పం చెన్నకేశ్వర్, తెల్ల ప్రసాద్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ఘనంగా బీజేపీ స్థాపన దినోత్సవం



- జెండా ఆవిష్కరణతో దేశభక్తి నినాదాలు...
- రంజోల్ వార్డు-4లో కార్యకర్తల ఉత్సాహం...
- పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని పిలుపు...

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) స్థాపన దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పట్టణం2 అధ్యక్షుడు శ్రీ రమేష్ రెడ్డి బసంతాపూర్ ఆధ్వర్యంలో రంజోల్ వార్డు4లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ అసెంబ్లీకి చెందిన సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ రమేష్ రెడ్డి బసంతాపూర్ గారు బీజేపీ జెండాను ఆవిష్కరించి స్థాపన దినోత్సవాన్ని జరుపుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సుశాసనం, ప్రజా సేవల లక్ష్యాలతో బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విలువలను ప్రజల్లో మరింతగా వ్యాప్తి చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

## 2025 26 ఆర్థిక పునరావాస పథకం కింద 2 యూనిట్లను ట్రాన్స్ జెండర్ లకు మంజూరి చేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 6**



కామారెడ్డి జిల్లాకు 202526 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పునరావాస పథకం కింద 2 యూనిట్లను ట్రాన్స్జెండర్ లకు మంజూరు చేయడం జరిగింది.సోమవారం నాడు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గారి చేతుల మీదుగా రూ.75000/ చెక్కులను ఇద్దరు ట్రాన్స్జెండర్ లకు పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం అందించే ఈ సహాయం తమకు ఎంతో బలం చేకూరిందని ట్రాన్స్జెండర్ వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి.ఏ.ప్రమీల గారు మరియు సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్ గారు పాల్గొన్నారు.

## ప్రజావాణి 154 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 6**



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో 154 దరఖాస్తు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు

ఆయా శాఖల కు సంబందించిన దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

## ఆరుట్ల శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో 5వ సోమవారం అన్నదాన కార్యక్రమం



- అన్నదాన ప్రభువు పల్లె శ్రీనివాస్ గౌడ్

**మంచాల వెలుతురు ఏప్రిల్ 06:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో 5వసోమవారం రోజు గౌడ సంఘం పెద్దలు దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి శివభక్తుడు సుంకరి రఘునాథ్ గౌడ్ ఈసోమవారం అన్నదాన ప్రభువు పల్లె శ్రీ నివాస్ గౌడ్ సహకారంతో ముందుగా కంఠమహేశ్వరస్వామికి శివలింగానికి ప్రత్యేకపూజలు చేసిన గౌడ సంఘం పెద్దలు శివభక్తులు అనంతరం అన్నదానకార్యక్రమం నిర్వహించారు భక్తులకు దగ్గర ఉండి అన్న ప్రసా దం వట్టించిన భక్తులు నూకం రాజు ముదిరాజ్ ఎన్నుదుల మహేష్ అన్నదాన కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తంగడిపల్లి నరేందర్ గౌడ్ అంతటిరాజు గౌడ్ వెదిరె రమణా రెడ్డి వైయస్సార్ మాధగోని జంగ య్యగౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ శివభక్తుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ ఎన్నుదుల సురేష్ మాడుగుల యాద య్యగౌడ్ సుంకరి జంగయ్యగౌడ్ మద్ది బాషా కొంకణి మురళి భక్తులు తదితరులుపాల్గొన్నారు

## రామన్నపేటను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి.

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 06:**

అసెంబ్లీ నియోజకవర్గాల పెంపులో భాగంగా రామన్నపేట ను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా అన్నారు. రామన్నపేటలో ప్రభుత్వాసుపత్రి, కోర్టు డివిజన్ ఆఫీసులు అన్ని కార్యాలయాలు ఉండి గతంలో కూడా నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రామన్నపేట ను ప్రస్తుతం పెంచే నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రామన్నపేట ను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించేదాకా అందరు కూడా ముక్తకంఠంతో ఏకతాటిపై ఉండి నియోజకవర్గం సాధించుకునే విధంగా భాగస్వాములు కావాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రామన్నపేట మండల పార్టీ అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్ చేనేత నాయకులు గోసిక చక్రపాణి తెలుగుదేశం పార్టీ రామన్నపేట బి. సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, గజం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ కార్యవర్గంలో స్థానం

- విజయ్ మోహన్ రెడ్డికి తండాల నుంచి ఘన సత్కారం
- పార్టీ విస్తరణే లక్ష్యం – సన్మాన సభలో విజయ్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు...

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**



తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన కార్యవర్గాన్ని ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మరియు ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమితులైన మొగుడంపల్లి మండల మాజీ జడ్పీటీసీ విజయ్ మోహన్ రెడ్డికి మొగుడంపల్లి మండలంలో ఘన సన్మానం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని గిరిజన తండాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ్ మోహన్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన విజయ్ మోహన్ రెడ్డి, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అనేక రంగాల్లో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందన్నారు. ప్రధాని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి, ప్రతి కుటుంబానికి చేరేలా చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. బీజేపీ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే దిశగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, యువ నాయకులు చవాన్ మధు, జగన్నాథ్ హిందూ, మొగుడంపల్లి మండలంలోని పలు తండాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతమే లక్ష్యం...శ్రేణులు ఐక్యంగా పని చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెట్లోళ్ల విజయ్ మోహన్ రెడ్డి...

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**



రాబోయే రోజుల్లో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో భారతీయ జనతా పార్టీని మరింత పటిష్టం చేయడమే ప్రధాన లక్ష్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెట్లోళ్ల విజయ్ మోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ, శ్రేణుల సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

సోమవారం పట్టణంలోని శివాజీ విగ్రహం ఆవరణలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ సూచనలతో గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధానమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా పార్టీపై విశ్వాసం పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. అలాగే అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు జరగేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రవణ్, సీనియర్ నాయకులు సుధీర్ బండరి, అరుణ కౌలాస్, అర్చన శారదా, కృష్ణారెడ్డి, మహేష్ చవాన్, మొగుడంపల్లి జగన్నాథ్ హిందూ తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పాత భవనం.. ప్రారంభానికి నోచుకోని నూతన భవనం!

- -వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నేత నామ రవి కిరణ్ డిమాండ్...

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**





సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని 27వ వార్డులో గల సహాయ వ్యవసాయ సంచాలకుల (ఏడిఏ) కార్యాలయ భవన దుస్థితిపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేత నామ రవి కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా నిర్మాణం పూర్తయినప్పటికీ, చిన్నపాటి పనుల సాకుతో కొత్త భవనాన్ని ప్రారంభించకపోవడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. రైతులు అధికారుల సౌకర్యార్థం, గత ప్రభుత్వంలో 2022 జనవరి 30న అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్.రావు రూ. 40 లక్షల వ్యవసాయ నిధులతో ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతన భవన నిర్మాణం దాదాపు పూర్తయింది. అయితే, కేవలం కొన్ని పెండింగ్ పనుల కారణంగా దీనిని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు వినియోగిస్తున్న పాత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం ఏ క్షణంలో కూలుతుందో తెలియని స్థితిలో ఉండటంతో రైతులు, సిబ్బంది ప్రాణభయంతో గడపాల్సి వస్తోంది.

ఈ సందర్భంగా నామ రవి కిరణ్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించిన భవనాన్ని నిరుపయోగంగా ఉంచడం సరికాదు. వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేసి నూతన భవనాన్ని ప్రారంభించాలి. అలాగే ప్రమాదకరంగా ఉన్న పాత భవనాన్ని వెంటనే తొలగించి, రైతులకు మెరుగైన సేవలు అందేలా చూడాలి అని అధికారులను డిమాండ్ చేశారు.

# గుండ్లపల్లి స్టేజ్ వద్ద బిజెపి జెండా గద్దే ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- సిద్ధాంతమే బీజేపీ స్ట్రెంత్... క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి...

**గన్నేరువరం వెలుతురు ఏప్రిల్ 06:**





గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద సోమవారం రోజున బిజెపి జెండా గద్దే ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలం తోనే ఈ స్థాయికి వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని , క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి అన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరుగు లేని శక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ అంత్యోదయ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు. పార్టీ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆకాంక్షించినట్టు అర్హులైన పేద వారందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదం బిజెపి విధానమన్నారు. దేశ ప్రజలాంత బిజెపి పై ఎనలేని విశ్వాసం తో ఉన్నారని, అందుకే వరుసగా మూడుసార్లు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు.,. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లడానికి కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యలపై నిరంతరం పోరాటం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కరివేద మైహిపాల్ రెడ్డి , పుల్లెల పవన్ కుమార్ ,సొల్లు అజయ్ వర్మ ,ముత్యాల జగన్ రెడ్డి ,సోమరాజు రెడ్డి ,పకిడి మహేందర్, పుల్లెల రాము, బొమ్మిడి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గన్నేరువరం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ పార్టీ జెండాను ఎగరవేశారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జహీరాబాద్‌లో జెండా ఆవిష్కరణ...

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బీజేపీ శాఖ పిలుపు మేరకు జహీరాబాద్ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా కొనసాగింది. "భారత్ మాతాకీ జై", "జై బీజేపీ" నినాదాలు మారుమోగాయి.

బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు విజయ్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేర్చే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా పార్టీపై విశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబత్ జగన్నాథ్, రాష్ట్ర నాయకులు సుధీర్ భండారి, అరుణ కౌలాస్, బీజేపీ కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రవణ్, నాయకులు సోమా అనిల్, కిష్టారెడ్డి, అర్చన శారద, అనిరుధ్ రెడ్డి, మారయ్య, సురేష్ పూరి, ఆకాష్, రాకేష్, మనోజ్, సతీష్, చందు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## పార్టీ జెండా ఎగరవేసిన కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 06:**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరపాలక సంస్థ ఏడో డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ హౌసింగ్ బోర్డ్ లోని తన స్వగృహం పై పార్టీ జెండాను ఎగరవేశారు. తదనంతరం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తోట సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట సాగర్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ నేతృత్వంలో ఏర్పాటైన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తల కలిగిన పార్టీగా అవతరించిందన్నారు. గొప్పనైన ఇలాంటి పార్టీ లో తాను కూడా ఒక కార్యకర్త అయినందుకు గర్వంగా ఉందన్నారు. బిజెపి కుటుంబ సభ్యులందరికీ ఆయన ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# గోరింటాకులో ఔషధ గుణాలు.. మీకు తెలుసా..?

గోరింటాకు.. అంటే తెలియని వారే లేరు. చేతిపై గోరింటాకు పెట్టుకోవడం భారత స్త్రీలకు తరాలుగా వస్తున్న ఆచారం. దీనినే మెహిందీ, మైదాకు అనే పేరుతో పిలుస్తారు. ఈ ఆకును స్త్రీలు చాలా ఇష్టంగా చేతికి పెట్టుకొని ఎర్రగా పండగానే మురిసిపోతూ ఉంటారు. ఇది మగువకు అందాన్ని ఇవ్వడమే కాకుండా గోరింటాకులో కొండంతా ఔషధగుణాలు దాగి ఉన్నాయి. అవేమిటో తెలుసుకుందాం.

ప్రస్తుత పరిస్థితుల్లో గోరింటాకును మర్చిపోతున్నారు ఆడవారు. చాలామంది దానికి బదులుగా రెడీమెడ్ మెహిందీని వాడుతున్నారు. కానీ రానురాను అది చేతి నుంచి ఊడిపోయి.. తినే సమయంలో ఆహారం ద్వారా కడుపులోకి చేరుతుంది. కానీ గోరింటాకు పెట్టుకోవడం వల్ల అలాంటి సమస్యలు ఉండవు.

భారతీయులు అనాదిగా వినియోగిస్తున్న ప్రతి మొక్క లేదా దాని ఉత్పత్తులలో ఔషధ గుణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అలాంటిదే గోరింటాకు కూడా. గోరింటాకును మెత్తగా నూరి అరికాళ్లకు మందంగా రాస్తే అరికాళ్లమంట తగ్గుతుంది. సెగగడ్డలు వచ్చి ఎంతకూ పగలకుండా ఉన్నప్పుడు గోరింటాకు మెత్తగా నూరి సెగ గడ్డలపైన వేస్తే నొప్పి తగ్గుతుంది. మూత్రములో వీర్యం పోతుంటే గోరింటాకు రసాన్ని ప్రతి రోజు చెంచాడు తాగితే మంచి ఫలితం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వెంట్రుకలు రాలిపోతున్నా, నెరసి పోతున్న గోరింటాకు పట్టించడం వల్ల ఫలితం ఉంటుంది. గోరింటాకు క్రిములను నాశనం చేస్తుంది. కంటికి కనిపించని సూక్ష్మ క్రిములను గోరింటాకు నశింపజేస్తుంది. గోరింటాకును నెలకొక్కసారి చేతికి పెట్టుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గోరింటాకు చెట్టు బెరడు కషాయాన్ని లేదా చూర్ణాన్ని ఉపయోగించి చర్మ వ్యాధులను నివారించవచ్చు. కాలిన గాయాలను. నోటిపూతను, తలనొప్పి, కణితులు, వ్రణాలు, జుట్టు సమస్యలను నయం చేసుకోవచ్చు. నీరసాన్ని తగ్గించడంలోనూ గోరింటాకు ఉపయోగపడుతుంది. 5 గ్రా. పచ్చి గోరింటాకును తీసుకుని నీటిలో వేసి ఒక రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే గోరింటాకును చేత్తో బాగా నలిపి వడకట్టి ఆ నీటిని ఉదయం పరగడుపున తాగాలి. ఇలా నెల రోజుల పాటు క్రమం తప్పకుండా చేయడం వల్ల ఎంతటి ఎండలో తిరిగినా నీరసం రాకుండా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా రక్తం శుభ్రపడుతుంది. శరీరానికి ఎంతో బలం చేకూరుతుంది.





## ప్లాస్టిక్ కప్పులో టీ తాగుతున్నారా..?


# తస్మాత్ జాగ్రత్త!

టీ..అంటే తెలియని మనిషులే ఉండరు. ఆహా టీ..అంటూ ఆస్వాధిస్తూ చాలా మంది ఇష్టంగా తాగుతుంటారు. ఇది రోజువారీ జీవితంలో తీసుకునే పానీయాల్లో ఒకటిగా మారింది. పనిచేసి అలసిపోయినా.. ఆలోచనలతో తలనొప్పి వచ్చినా చాలా ఆఫీసుల్లో ఎంప్లాయిస్ టీలు ప్లాస్టిక్ కప్పులో తాగుతారు. అయితే ఇది అస్సలు మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. మీరు కూడా పేపర్ కప్పుల్లో టీ తాగుతున్నారా..? అయితే ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే..

ప్లాస్టిక్ మానవాళికి ఎంత హాని చేస్తుందో ఇప్పటికీ చాలామంది నిపుణులు చెబుతూనే ఉన్నారు. అయినా వీటి వాడకం ఏ మాత్రం తగ్గడం లేదు. పేపర్ కప్పుల్లో టీ తాగితే స్లో పాయిజన్ తాగినట్లేనని వైద్య నిపుణులే చెబుతున్నారు. టీ, కాఫీ లేదా ఏదైనా వేడి పదార్థాలను పేపర్ కప్పులో పోసినప్పుడు మైక్రో ప్లాస్టిక్ పొర కరగడం ప్రారంభమవుతుంది. ఈ పొర నుంచి సూక్ష్మ కణాలు బయటకు విడుదలవుతాయి. అవి కంటికి కనిపించనంత చిన్నగా ఉంటాయి. వీటిని మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే చూడగలం. ఇవి కప్పులోని ద్రవ పదార్థాల్లో కలిసి పోయి జీర్ణాశయంలోకి వెళ్తాయి. ఫలితంగా ప్లాస్టిక్ కణాలు ఆరోగ్యాన్ని దెబ్బతీసి క్యాన్సర్ లాంటి వ్యాధులకు దారి తీస్తాయని నిపుణులు చెప్తున్నారు.

రోజుకి రెండు, మూడు సార్లు పేపర్ కప్పుల్లో టీ తాగే వ్యక్తులకి ప్రతిసారి లోపలికి ప్రవేశించి హాని చేస్తాయంటా. ఇది ఇలానే కొనసాగితే ఎండోక్రైన్ వ్యవస్థ దెబ్బతిని, పునరుత్పత్తి వ్యవస్థపై కూడా ఎఫెక్ట్ పడుతుంది. టీ అనేది బాగా అలసి పోయినప్పుడే తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే మధ్యాహ్నం భోజనం చేసే గంట ముందు గంట తర్వాత టీ తీసుకోకపోవడమే మంచిదని సూచిస్తున్నారు.






# వేసవిలో బెస్ట్ స్కిన్ కేర్.. టిప్స్ ఇవే


వేసవి కాలం వచ్చిందంటే.. అధిక ఉష్ణోగ్రత ప్రభావంతో చర్మంపై ఎన్నో మార్పులు కనిపిస్తాయి. చెమటతో చర్మం జిడ్డుగా మారడం, చర్మం కమిలిపోవడం, త్వరగా నల్లబడటం, ముడుతలు పడి అందవిహీనంగా అయిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నవుతాయి. ఇలాంటి సమయంలో చర్మ సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. లేదంటే అందాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అయితే ఈ చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చు.

వేసవిలో మనిషి శరీరం చాలా తేమను కోల్పోతుంది. కాబట్టి ఎప్పుడికప్పుడు నీటితో హైడ్రేట్ చేయడం చాలా ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు. నీరు ఎక్కువగా తాగడం వల్ల చర్మం మృదువుగా, తేమగా ఉంటుంది. అలాగే పండ్లు పుష్కలంగా తినడం వల్ల చర్మం, జీర్ణక్రియ వ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది. రోజ్ వాటర్‌లోని సహజ శీతలీకరణ లక్షణాలు వేసవికి అద్భుతమైనవి. కాబట్టి దానిని ప్రయత్నించవచ్చు. వీటితో పాటు నిద్ర కూడా చాలా అవసరం.

రోజుకు ఏడెనిమిది గంటలు నిద్రపోవాలి. అలాగే రోజుకు మూడు సార్లు ముఖాన్ని శుభ్రపరుచుకోవడం ముఖ్యం.

వేసవిలో ముఖాన్ని తాజాగా, చల్లగా ఉంచడంలో టమాటాను మించింది లేదు. టమాటో, నిమ్మరసం మిక్స్ చేసి ఫేస్ ప్యాక్‌లా తయారు చేసుకుని ముఖానికి అప్లై చేసి 10 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో కడగాలి.

దీని ద్వారా చర్మం చల్లబడడమే కాకుండా,హైడ్రేట్‌గా ఉంటుంది. ఒకవేళ ఎండలో బయటకు వెళితే ముఖానికి స్కార్ఫ్, కళ్లకు కూలింగ్ గ్లాస్‌లు పెట్టుకోవడం, గొడుగు వాడటం మంచిది. ఎండలో తిరిగి వచ్చిన తర్వాత ఐస్ ప్యాక్ తో చర్మాన్ని మర్దన చేసుకోవడం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. వీలైనంత వరకు మధ్యాహ్నం వేళల్లో ఎండలోకి వెళ్లకుండా ఉండటం ఉత్తమం.



# ఆడవారి నుదిటిన 'బొట్టు' వెనక సైన్స్..!

**మన దేశం హిందూ సంస్కృతికి ప్రతీకకగా నిలుస్తది. మన పూర్వికులు ఏ ఆచారం పెట్టినా దాని వెనుక వైజ్ఞానిక అంశాలు దాగి ఉంటాయి. హిందూ నమ్మకాల ప్రకారం నుదుట బొట్టు పెట్టుకోవడం తప్పనిసరి. బొట్టు పెట్టుకోకుండా ఉండటం అశుభ ఫలితాలను ఇస్తుందని నమ్ముతారు. ఇది కేవలం నమ్మకాలకు సంబంధించిన విషయమేనా? .. అంటే కాదని చెప్పవచ్చు. దీనిలో కొంత సైన్స్ దాగి ఉందని ప్రముఖులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం.**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం బొట్టును స్వచ్ఛతకు చిహ్నంగా భావిస్తారు. నుదిటిపై బొట్టు పెట్టుకోవడం వల్ల కనుబొమ్మల మధ్యలో ఉంటే అధిష్టాన దేవతకు శక్తి , రక్షణ లభిస్తాయని జ్యోతిష్య శాస్త్రం తెలుపుతుంది. ఇక సైంటిఫిక్ అధ్యయనాల ప్రకారం నుదిటిపై తిలకం పెట్టుకోవడం వల్ల పిట్యూటరీ గ్రంధి ఉత్తేజితం అవుతుంది. కుంకుమలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయట.. కాబట్టి దీన్ని నుదుటన పెట్టుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగ్గా ఉంటుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని అంటారు.

మెదడు చురుగ్గా మారి సోమరితనం నశిస్తుందని, మానసిక ఒత్తిడి తగ్గి రిఫ్రెషింగా అనిపిస్తుందని తెలుపుతున్నారు. నుదిటిపై తిలకం ధరించినప్పుడు నాడీ మండల క్రియాశీలత ప్రారంభమయి నాడీ మండలాన్ని సక్రియం చేస్తుంది. ఫలితంగా నిద్రలేమి, సైనసైటిస్, మానసిక ఇబ్బందులు వంటి వివిధ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. బొట్టు పెట్టుకునే ప్రాంతాన్ని రోజూ మసాజ్ చేస్తే నరాలు సడలిస్తాయి. దీంతో శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయని చెబుతున్నారు.





# కుంకుడు కాయతో ఉపయోగాలివే..!

**కుంకుడు కాయ.. ఇది సహజంగా పకృతినుంచే లభిస్తుంది. దీన్ని పూర్వం మహిళలు తలస్నానం చేయడానికి ఉపయోగించేవారు. ఈరోజుల్లో షాంపులు వచ్చాక వాటిని ఉపయోగించేవారు తక్కువయ్యారు. ఈ కుంకుడు కాయలతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. అవేమిటో తెలుసుకుందాం..**

కుంకుడుకాయలను వాడాలంటే కొంత శ్రమ కూడా ఉంటుంది. ఆ కాయలను చితక్కొట్టి, వాటిలో గింజలను తీసెయ్యాలి. వాటిని వేడి నీటిలో నానపెట్టి... ఆ రసంతో తలరుద్దుకునేవారు. ఇలా చేయడం ద్వారా సెపోనిన్ వలన నురుగ తయారై తలపైనున్న మలినాలు తొలగిపోయి, వెంట్రుకలు శుభ్రపడతాయి. కుంకుడుకాయ రసం నేచురల్ షాంపుగా పనిచేస్తుంది. కుంకుడు గింజల నుండి లభించే నూనె కీటక సంహారిణిగా పనిచేస్తుంది. పట్టు, సిల్క్ చీరలను శుభ్రపరచటానికి కుంకుడు రసం ఎంతో మేలైనది. నిజానికి తలంటుకి కుంకుడుకాయలను వాడటమే మంచిదని వైద్య నిపుణులు అంటున్నారు. దీని ద్వారా వెంట్రుకలు ఆరోగ్యంగా ఉండటమే కాకా పేలు, చుండ్రులాంటి సమస్యలు రావు. వేసవిలో కుంకుడుకాయలను బాగా ఎండబెట్టి పొడి చేసుకుని నిల్వ చేయొచ్చు. దీని వల్ల తలస్నానం చేసిన ప్రతీసారీ కుంకుడుకాయలను కొట్టుకునే శ్రమ తప్పుతుంది. ఎండబెట్టిన కమలాతొక్కలు, నిమ్మతొక్కలు, మందారాకులు, మందారపూలు, మెంతులను పొడిచేసి కుంకుడు పొడిలో కలపవచ్చు. వీటన్నిటినీ కలిపిన పొడితో తలస్నానం చేస్తే వెంట్రుకలు నల్లగా ఉంటాయి. త్వరగా నెరవవు. వీటిలో ఎటువంటి రసాయనికాలు కలువవు. కనుక జుట్టు నల్లగా నిగనిగలాడుతుంది. కుంకుళ్ళు తలస్నానానికి కాక, చర్మ సౌందర్యానికీ, మృదుత్వానికీ, చర్మ ఆరోగ్యానికీ తోడ్పడతాయి. కుంకుడురసంలో బంగారు ఆభరణాలను నానబెట్టి, మెత్తని బ్రష్‌తో మృదువుగా రుద్దితే... అవి శుభ్రపడి ధగదగా మెరుస్తుంటాయి.







# తలనొప్పికి ఉపశమనం.. ఇవే ఆయుర్వేద చిట్కాలు

## తలనొప్పుల్లో 200 పైగా రకాలు.. మీకు తెలుసా..?

తలనొప్పి.. ప్రతీ ఒక్కరిలో వచ్చే సాధారణ సమస్య. తలనొప్పుల్లో 200 పైగా రకాలున్నాయంటా. వాటిలో వచ్చే తల నొప్పి ఎలాంటిదనేది కచ్చితంగా అంచనా వేయడం కష్టమే. వీటిలో కొన్ని సాధారణ తలనొప్పులు, కొన్ని ప్రాణాంతకమైన తలనొప్పులూ ఉన్నాయి. ఈ బాధ నుంచి తప్పించుకోవడానికి చాలా మంది మందులు వేసుకుంటారు. అయితే ఇలా పేయిన్ కిల్లర్లు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే తరచుగా తలనొప్పి వస్తున్నట్లు అయితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

సాధారణంగా వచ్చే తలనొప్పుల నుంచి తక్షణ ఉపశమనం పొందాలంటే ఈ కింది చిట్కాలను పాటించండి.

వైద్య నిపుణులు చెప్పిన దానిప్రకారం... భోజనం టైంకి తినకపోయిన తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ తలనొప్పి వేధిస్తుంటే..టైంకి తినే అలవాటు చేసుకోవాలి. కొందరికి స్వీట్స్ తింటే కూడా తలనొప్పి వస్తుంది. వీటిని గమనించి అవి తినడం మానేయాలి. ఒక గ్లాసు వేడి నీటిలో కొద్దిగా నిమ్మరసం కలుపుకొని తాగితే తలనొప్పి తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గోరువెచ్చని ఆవుపాలు సైతం తలనొప్పి నివారణిగా పనిచేస్తుందంటా. సరిగా కూర్చోకపోవటం, నిలబడకపోవటం వల్ల తల,మెడ,భుజాల వెనుక కండరాలు ఒత్తిడికి గురవుతాయి. దీని కారణంగానూ తలనొప్పి వస్తుంది. అదేపనిగా మెడ వంచి ఫోన్ చూసినా తలనొప్పి వస్తుంది. వీటిని గమనించి డైలీ రొటీన్‌లో సరిచేసుకోవాలి.

అలాగే.. తలనొప్పి సమస్య నుంచి బయటపడటానికి లవంగాలు సహాయపడతాయి. లవంగాలు నొప్పిని తగ్గించే లక్షణాలు ఉన్నాయి. తలనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి.. కొన్ని లవంగాలను శుభ్రమైన గుడ్డలో కట్టి వాసన చూస్తూ ఉండాలి. ఇలా చేయడం వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. తలనొప్పిని తగ్గించడంలో అల్లం కూడా ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా అల్లం రసం తాగడం వల్ల తలనొప్పి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. తలలో వాపులా తయారైన రక్తనాళాల వాపును తగ్గించడంలో అల్లం రసం ప్రధాన పాత్ర పోషిస్తుంది.





# 'డెకాయిట్' యాక్షన్ థ్రిల్ చేస్తుంది, ప్రేమకథ ప్రేక్షకుల మనసులో నిలిచిపోతుంది-హీరో అడివి శేష్



బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ పాన్‌ఇండియా యాక్షన్‌రొమాంటిక్ థ్రిల్లర్ 'డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, డెకాయిట్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో అడివి శేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**డెకాయిట్ తెలుగు ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.. హిందీ రెస్పాన్స్ ఎలా ఉంది?**

హిందీలో చాలా అద్భుతంగా ఉంది. హిందీలో మేము ఊహించిన దాని కంటే చాలా చక్కని రీచ్ ఉంది. ఫస్ట్ టైం భోజ్ పురి లో కూడా ప్రీమియర్ చేస్తారా అని అడిగారు. అది విన్నప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. పవన్ సింగ్ గారు ఇందులో చేయడం భోజ్ పురికి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**మీ గత సినిమాల్లో కూడా ప్రేమ కథలు ఉన్నాయి కానీ.. ఈ ప్రేమ కథకి ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?**

నా గత సినిమాల్లో ఒక బిగ్ ప్లాట్ఫామ్ చేరుకోవడానికి లవ్ స్టోరీ వుంటుంది. కథలో ఒక చిన్న భాగంగా ఉంటుంది. కానీ ఈ సినిమాలో లవ్ స్టోరీ నే మెయిన్ ప్లాట్ ఫామ్.ఈ మొత్తం సినిమాకి లవ్ స్టోరీయే కారణం. ఒక లవ్ స్టోరీ లో యాక్షన్ చూడ్డానికి వెళ్తే మీరు చాలా హ్యాపీగా ఫీల్ అవుతారు. ఒక యాక్షన్ సినిమాలో లవ్ చూడడానికి వెళ్తే మాత్రం డిసప్పాయింట్ అవుతారు. ఇందులో ఎమోషన్స్ అన్నీ కూడా ఆర్గానిక్ గా ఉంటాయి.

**ఈ కథకు ఏదైనా స్ఫూర్తి ఉందా?**

ఒకరోజు ఒక విజువల్ మెటాఫర్ నా మైండ్ లోకి వచ్చింది. 'ఒక బిజీ రోడ్డుపైన ఒక కాంక్రీట్ సిమెంట్ ఫుట్ పాత్ క్రాక్ నుంచి ఒక చిన్న పువ్వు బయటికి వస్తే'...ఈ విజువల్ ఇమాజినేషన్ నుంచి ఈ కథ మొదలైంది. ఒక ఇంటెన్స్ యాంగర్ యాక్షన్ మధ్యలో మధ్యలో లవ్ స్టోరీ తయారు చేశాం. మీరు ఇప్పటివరకు స్క్రీన్ మీద డాన్స్ చేయలేదు. ఈ సినిమాతో మొదలుపెట్టారు దీనికి కారణమేదైనా ఉందా?

చిన్నప్పుడు ఫంక్షన్ లో డాన్స్ చేస్తున్నప్పుడు నువ్వు చాలా పొడుగ్గా ఉన్నావు డాన్స్ చేయొద్దు ఎవరో అన్నారు అప్పటినుంచి ఆ ఫీలింగ్ ఎలా ఉండిపోయింది. నాకు నేనే ఆ లిమిట్ పెట్టుకున్నాను. కానీ ఈ సినిమా కోసం ఆ లిమిటేషన్ దాటాను. ఇందులో హరి క్యారెక్టర్ నుంచి చాలా ఇన్స్పైర్ అయ్యాను. తను మొహం మీద మాట్లాడే వ్యక్తి చాలా ఓపెన్ గా ఉండే క్యారెక్టర్. ఈ పాత్ర కోసమే మదనపల్లి యాస ప్రాక్టీస్ చేసి చేసి ఇంట్లో కూడా మాట్లాడటం మొదలు పెట్టాను. నా యాస చూసి మా అమ్మ 'ఏంటి ఇలా మాట్లాడుతున్నావ్' అన్నారు(నవ్వుతూ)

**ఈ సినిమా కాస్త డిలే అయింది కదా దీనికి కారణం?**

నిజానికి ఒక డిలే కాలేదు. నేను సినిమా చేసే ప్రాసెస్ ఎలా ఉంటుంది. నా వరకు గత రెండు సంవత్సరాలుగా రోజు ఆగకుండా పనిచేస్తున్నాననే ఉంది. కాకపోతే బయటికి అది రెండు సంవత్సరాలు అయింది కదా అనిపిస్తుంది. వరుసగా సినిమాలు రావాలంటే నేను రైటింగ్ ప్రాసెస్ లో ఉండకూడదు. గూడచారి 2 తర్వాత ఎమోషనల్ గా రీఛార్జ్ అవ్వాలి అనుకుంటున్నా. వేరే వాళ్ళ విజన్ లో వర్క్ చేయాలనుకుంటున్నాను.

**డాల్బీ లో రిలీజ్ చేయాలి అనే ఆలోచన ఎప్పుడు వచ్చింది?**

మాకు మొదటి నుంచి సినిమాని డాల్బీలో రిలీజ్ చేయాలని ఉంది. కాకపోతే అల్లు అరవింద్ గారు ఫోన్ చేసి సినిమా చాలా ప్రామిసింగ్ గా ఉంది కొలబరేట్ అవుదాం అని చెప్పారు. అది నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**ప్రొడ్యూసర్ సుప్రియ గారి గురించి?**

ఈ సినిమాకి కర్త కర్మ క్రియ సుప్రియ గారు. వంద రోజులు షూటింగ్ అంటే 100 పెళ్లిళ్లు చేయడం లాంటిది. ఎన్నో కంప్లయింట్స్, ఈగోలు వుంటాయి. వీటన్నిటిని ఎంతో ఓపికతో తల్లిదండ్రులు భరిస్తారు. ప్రొడ్యూసర్ కూడా అంతే. సుప్రియ గారు ట్రూలీ జమ్ ప్రొడ్యూసర్.

**ఈ సినిమాలో మహేష్ బాబు గారి డైలాగ్ పెట్టడానికి కారణం?**

రైటింగ్ ప్రాసెస్ లో చాలా ఫ్లోలో వచ్చింది. ఆ సిచువేషన్ కి యాప్ట్ గా ఉంటుంది.

**మృణాల్ ఠాకూర్ గురించి?**

తను అద్భుతమైన నటి. తను సీన్ లో ఉన్న ఎమోషన్ ని బయట కూడా ఫీల్ అవుతుంది. తనతో ఒక సీన్ చేసిన తర్వాత పర్ఫామెన్స్ చూసి నేను చాలా సర్ప్రైజ్ అయ్యాను. మనం కూడా గేమ్ రైజ్ చేయాలని ఒక కాంపిటీషన్ స్పిరిట్ తో చేశాను.

## 'ఎం4ఎం' విడుదల ఎప్పుడంటే

ఉత్కంఠభరిత హత్యా కథాంశంతో తెరకెక్కిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఎం4ఎం (M4M - Motive for Murder)' చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. అమెరికన్ నటి జో శర్మా, సాంబీత్ ఆచార్య ప్రధాన పాత్రల్లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం పాన్ ఇండియా సినిమాగా ఐదు భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు మోహన్ వడ్లపట్ల స్వీయ నిర్మాణంలో మోహన్ మీడియా క్రియేషన్స్ బ్యానర్‌పై, ఎంసి విన్ గ్రూప్ యుఎస్ఏ సహకారంతో రూపొందించారు. భారతదేశంలో ఈ చిత్రాన్ని పీవీఆర్ ఐనార్స్ పిక్చర్స్ సంస్థ తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనుంది. అమెరికాలో విడుదల బాధ్యతలను టెక్‌ఫ్లిక్స్ ఉత్తర భారత విడుదలను .జెవెల్ ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో "M4M" చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. థియేటర్లలో విడుదలకు ముందే ఈ చిత్రం అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందింది.

## 'రాకాస' చిత్రాన్ని ఇంకా చూడని వాళ్లు వెంటనే చూడండి-అనిల్ రావిపూడి



జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల నిర్మించిన చిత్రం 'రాకాస'. ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న రిలీజ్ చేశారు. సినిమా సూపర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు సమ్మర్ ఫన్‌టాస్టిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌కి హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. అనిల్ రావిపూడి మాట్లాడుతూ ..* ''రాకాస' టీంకి బిగ్ కంగ్రాట్స్. ఈ చిత్రాన్ని ఇంకా చూడని వాళ్లు వెంటనే చూడండి. నిహారిక చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. ఓ మూవీని ఆడియెన్స్‌కి ఎంత వరకు రీచ్ చేయాలో, ఎలా ప్రమోషన్స్ చేయాలో అన్నీ చేశారు. ఐపీఎల్ సీజన్‌లోనూ 'రాకాస' కోసం ఆడియెన్స్ వస్తుండటం గొప్ప విషయం. కామెడీ ఉంటే జనాలు కచ్చితంగా థియేటర్‌కు వచ్చి సినిమాని చూస్తారు. నేను ఇంకా ఈ మూవీని చూడలేదు. కాకపోతే చాలా ఎపిసోడ్స్ చూశాను. అవి చూస్తేనే సంగీత్, గెటప్ శ్రీను, నయన్, వెన్నెల కిషోర్ గారి కామెడీ చూసి పగలబడి నవ్వేశాను. అనుదీప్ బీజీఎం, పాటలు బాగున్నాయి. ఓ అమ్మాయి (మానస శర్మ) డైరెక్టర్‌గా వచ్చి ఇంకో అమ్మాయి (నిహారిక) నిర్మాతగా నిలబడి.. బ్లాక్ బస్టర్ కొట్టారంటే హ్యాట్సాఫ్. వారిద్దరూ అలా ముందుకు వెళ్తూనే ఉండాలి. మానస శర్మ ఎప్పుడూ నవ్వుతూ ఉండాలని కోరుకుంటున్నాను. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్ నాకు చాలా ఇష్టం. సంగీత్ ఇలానే కంటిన్యూగా విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను.

## 'గాయపడ్డ సింహం'లో నేను చేసిన ధర్మ పాత్ర, కమల్ హాసన్ గారు కూడా చేసివుండరు. జేడీ చక్రవర్తి



తరుణ్ భాస్కర్ మోడరన్ ఎంటర్‌టైనర్ గాయపడ్డ సింహం అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ను సృష్టిస్తోంది. కొత్త దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ పతాకాలపై పవన్ సాదినేని సమర్పణలో కళ్యాణ చక్రవర్తి మంతిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి హీరోయిన్స్.


ఈ చిత్రానికి విద్యా సాగర్ చింత ఛాయాగ్రహణాన్ని నిర్వహించగా, స్వీకర్ అగస్తి సంగీతాన్ని అందించారు. జేడి చక్రవర్తి మాట్లాడుతూ.. యాక్టర్స్ అందరికీ కమల్ హాసన్ గారు ఒక కొలమానం. ఆయన చేసిన అన్ని క్యారెక్టర్లు వరల్డ్ సినిమా హిస్టరీలో ఎవ్వరూ చేయలేదు, చేయబోరు. అయితే "గాయపడ్డ సింహం"లో యాక్టర్‌గా కాదు, క్యారెక్టర్ పరంగా ఆయనకు రాని అదృష్టం నాకు వచ్చిందని భావిస్తున్నాను. అలాంటి క్యారెక్టర్ ఇందులో చేశాను. "ధర్మ" క్యారెక్టర్‌లో చాలా వేరియేషన్స్ ఉంటాయి. క్యారెక్టర్ పరంగా కమల్ హాసన్ గారు కూడా ఇలాంటి పాత్ర చేసి ఉండరు. అంత గొప్ప పాత్ర ఇందులో చేశాను. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ ప్రతి ఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'మనీ', సత్య, 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ట్రెండ్ సెట్టర్స్‌గా నిలిచాయి. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత అలాంటి క్యారెక్టర్ చేసే అవకాశం దొరికింది. ఈ సినిమాను పవన్ తన భుజాన వేసుకుని మొదలుపెట్టాడు. తర్వాత అందరూ ఒక టీమ్‌గా కలిసి పని చేశారు. ఈ సినిమా దిల్ రాజు గారికి నచ్చడం అనేది పెద్ద కమర్షియల్ కొలబద్ద. కశ్యప్ ఖచ్చితంగా చాలా ఇన్నోవేటివ్ డైరెక్టర్ అవుతాడు. ఈ సినిమాలో చాలా కొత్త రకం కామెడీ ఉంటుంది. తరుణ్ భాస్కర్, నేను, భాను ఇలా చాలామంది డైరెక్టర్స్ కలిసి పనిచేసిన సినిమా ఇది. కశ్యప్ ఎంతో మంది డైరెక్టర్స్‌తో పనిచేస్తూ తనకు కావాల్సింది తీసుకున్నాడు. చాలా కొత్త రకం హ్యూమర్ వున్న సినిమా ఇది. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు.

## న్యూ ఏజ్ కంటెంట్ తో అందరికీ రిలేట్ అయ్యే 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనిల్ రావిపూడి

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో అలరిస్తున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా, విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందిన క్రేజీ లవ్ స్టోరీ 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ చిత్రాన్ని నయనతార నిర్మించగా, కృతి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, యోగి బాబు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన తెలుగు టీజర్ ట్రైలర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శ్రీ పద్మిని సినిమాస్ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏప్రిల్ 10న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా దిల్ రాజు గారు ఇచ్చిన ఆఫర్ నాకు చాలా నచ్చింది. అయితే ప్రదీప్ హీరోగా ఆయన నిర్మాణంలో సినిమా చేస్తే నేను కచ్చితంగా చేస్తాను. ప్రస్తుతం అలాంటి ప్లాన్స్ లేవు, హ్యాపీగా డైరెక్షన్ చేసుకుంటున్నాం (నవ్వుతూ). ఈ సినిమా ప్రొడ్యూసర్ నయనతార గారు. మేము రీసెంట్ "శంకర్ వరప్రసాద్" సినిమా కోసం వర్క్ చేశాం. ఆమె చాలా హంబుల్ పర్సన్. విగ్నేష్ గారు నయన్ గారు చూపించిన ప్రేమ, ఆప్యాయత ఎప్పటికీ మర్చిపోలేను.ఈ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ అవుతోంది. విగ్నేష్‌గారు ఈ సినిమా తెలుగు డబ్బింగ్ నాకు ప్రత్యేకంగా చూపించారు. డబ్బింగ్ గురించి మర్చిపోయి సినిమా ఎంజాయ్ చేశాను. సినిమా చాలా న్యూ ఏజ్ కంటెంట్‌తో ఉంది. 2040లో మనం టెక్నాలజీ మీద ఎంత డిపెండ్ అవుతామో చాలా ఇన్నోవేటివ్‌గా చూపించారు. ప్రదీప్ అద్భుతంగా నటించాడు. ఎస్.జె. సూర్య గారు మరో హైలైట్. ట్రైలర్‌లో చూపింది చాలా తక్కువే. థియేటర్స్‌లో సినిమా మామూలుగా వుండదు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. కృతి ఈ సినిమాలో ఎక్స్‌ట్రార్డినరీగా నటించింది. ప్రదీప్ అందరికీ నచ్చే హీరో. ఎందుకంటే అతను మనలో ఒకడిలా అనిపిస్తాడు. అతని నటన చాలా రియల్‌గా ఉంటుంది. అందుకే అతనికి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ వస్తున్నాయి. ఈ సినిమా కూడా అతని కెరీర్‌లో మరో పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను.





## "పల్లిచట్టంబి" ట్రైలర్ రిలీజ్




మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ "పల్లిచట్టంబి". ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. "పల్లి చట్టంబి" సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీ ఈ నెల 10న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. "పల్లిచట్టంబి" సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే కున్నుంపురంలో పేదల భూములపై కొందరు స్వార్థపరులు కన్నేస్తారు. ఎదురు తిరిగిన ప్రజలను హింసించేందుకు అవినీతిపరుడైన ఓ పోలీస్ ఆఫీసర్ ను ఉపయోగించుకుంటారు. ఈ భూమిని, తమను కాపాడే ఓ వ్యక్తి కోసం అక్కడి ప్రజలంతా వేచి చూస్తుంటారు. ఆ సమయంలో వీరుడు లాంటి వ్యక్తి కున్నుంపురంలో అడుగుపెడతాడు. అక్కడి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాడు. ఆ ఊరి మట్టినే ఆయుధంగా మలచి, పెను తుఫాన్ లాంటి దాడులను ఎదుర్కొంటాడు. ప్రజలతో కలిసి ఎంతో ధైర్య సాహసాలతో ఈ వ్యక్తి చేసిన పోరాటం ఫలించిందా ?, ఆ భూమి ఊరి ప్రజలకే దక్కిందా ? లేదా ? అనేది ట్రైలర్ ఆసక్తిని కలిగించింది. ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ కూడా ఉన్నట్లు ట్రైలర్ తో తెలుస్తోంది. టొవినో థామస్ పర్ ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్సులు చేసిన విధానం, కయదు లోహర్ మేకోవర్, స్క్రీన్ ప్రెజెన్స్ ట్రైలర్ కు హైలైట్స్ గా నిలుస్తున్నాయి. 50, 60 దశకాల నేపథ్య కథను దర్శకుడు డిజో జోస్ ఆంటోనీ ఎంతో సహజంగా తెరకెక్కించారు.

## తెరచాప రిలీజ్ డేట్ ఫిక్స్




కైలాష్ దుర్గం నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం 'తెరచాప'. జోయల్ జార్జ్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రజల్ క్రిష్, ఎం.ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ కన్ఫామ్ అయ్యింది. ఏప్రిల్ 17వ తేదీన ఈ సినిమా విడుదల కానుంది. రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్‌ప్రతాప్ బండారి, ఫిష్ వెంకట్, జబర్దస్త్ అశోక్, నాగి, అప్పారావు, తదితరులు కీలకపాత్రలు పోషించారు.

## 'బ్యాడ్ బాయ్ కార్తీక్' ఖచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నానుహీరో నాగశౌర్య




హీరో నాగ శౌర్య, రామ్ దేశినా (రమేష్) దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రంతో మాస్ అవతార్ తో రాబోతున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించిన ఈ చిత్రం, సూపర్ హిట్ పాటలు , శౌర్యను మునుపెన్నడూ ఇంటెన్స్ గా చూపించిన పవర్‌ప్యాక్డ్ టీజర్ తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ నెల 17వ తేదీన విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా మేకర్స్ ఈరోజు థియేట్రికల్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. నరేష్ వీకే పాత్ర దేవుడిని ప్రార్థిస్తూ.. ప్రమాదకరమైన వ్యక్తుల అణచివేతలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యాన్ని ప్రజెంట్ చేస్తుంది. ఆ సమయంలో 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే రగ్గ్డ్, తన రూల్స్ తో జీవించే పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఎంట్రీ అదిరిపోతుంది. విలన్‌పై అతను ఎలా పోరాడుతాడు, అమాయకులని ఎలా కాపాడుతాడు అన్నదే కథలో ప్రధానాంశం. హీరో నాగశౌర్య మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. చాలా రోజుల తర్వాత మిమ్మల్ని కలవడం చాలా హ్యాపీగా ఉంది. మా ప్రొడ్యూసర్ గారు ఈ సినిమా జరగాలని ఎంతో పట్టుదలతో ముందుకు తీసుకొచ్చారు. ఆయనకి హ్యాట్సాఫ్. ఆయన అనుకున్నదంతా జరగాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకి మంచి కలెక్షన్స్, పేరు రావాలని కోరుకుంటున్నాను.ఈ సినిమా ఏప్రిల్ 17న రిలీజ్ అవుతుంది. అందరూ థియేటర్లలో చూసి ఆశీర్వదించాలి. ఖచ్చితంగా మీకు నచ్చుతుందని నమ్ముతున్నాను. "ఆరెంజ్" సినిమా పాటలు విన్నప్పటి నుంచి హారిస్ జయరాజ్ గారితో వర్క్ చేయాలని అనుకునేవాడిని. ఈ సినిమాతో ఆ అవకాశం వచ్చింది. ఆయన చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. అలాగే రసూల్ గారితో వర్క్ చేస్తే ఎలా ఉంటుందో అనుకునేవాడిని. ఆయన కెమెరాలో నేను ఎలా కనిపిస్తానో చూడాలని ఉండేది. ఈ సినిమా ద్వారా అది సాధ్యమైంది. నన్ను చాలా బాగా చూపించారు. ప్రభాస్ గారి "ఈశ్వర్" సినిమాలో శ్రీదేవి గారిని చూసాను.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది







రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ

- **రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**

రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల అభివృద్ధి కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహత్తర సంకల్పంతో ముందుకు సాగుతోంది. శృంగేరి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ స్వామివారి ఆదేశానుసారం, వారి మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల పునర్నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వేములవాడ, భద్రాచలం, బాసర వంటి ప్రముఖ క్షేత్రాలను దాదాపు ₹1500 కోట్ల నుంచి ₹2000 కోట్ల వ్యయంతో దివ్యంగా, భవ్యంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

**ఈ కార్యక్రమం ద్వారా:**

- భక్తులకు ఆధునిక సౌకర్యాలు అందించడం
- నిత్యపూజలు, నిత్యకళ్యాణాలు, హోమాలు సక్రమంగా నిర్వహించడం
- బ్రాహ్మణ పోషణ, దేవాలయ సంరక్షణ
- సనాతన ధర్మ పరిరక్షణ

వంటి లక్ష్యాలను సాధించాలనేది కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు.

అలాగే, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం దేవాలయాలను ఉపయోగించే వారికి ఇది సమాధానమని, కాంగ్రెస్ పార్టీ ఆచరణలో సనాతన ధర్మాన్ని ప్రజలలోకి తీసుకెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.

వేములవాడ రాజన్న దేవాలయం, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం (భక్త రామదాసు నిర్మితం), బాసరలోని శ్రీ సరస్వతి దేవాలయం వంటి చారిత్రాత్మక ఆలయాలను పునరుద్ధరించడం ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించబడుతుంది.

గతంలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు యాదాద్రి ఆలయ నిర్మాణం చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఈ మూడు క్షేత్రాల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.

**భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం:**

- టెంపుల్ సిటీగా
- ఐటీ హబ్‌గా
- మెడికల్ హబ్‌గా
- ఇండస్ట్రియల్ హబ్‌గా

దేశంలో ముందంజలో నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

అలాగే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తామని తెలిపారు

## కృష్ణా జిల్లా కి వంగవీటి రంగా పేరు పెట్టాలి

- **కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస రావు.**

**విజయవాడ వెలుతురు ఏప్రిల్ 06:**

విజయవాడ లో ప్రముఖ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్, వంగవీటి మోహన్ రంగా జిల్లా సాధన సమితి అధ్యక్షుడు వేల్పూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ,ఇళ్ల పట్టాలు మంజూరు కోసం ప్రాణాలు త్యాగం చేసిన విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా పేరు కృష్ణా జిల్లా కి నామకరణం చేయాలని సిఎం చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ని డిమాండ్ చేశారు. రంగా హత్య జరిగి 40 సంవత్సరాల కాలం నిండిన కూడా, రంగా పేరు పెట్టకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నారు అని, కాని అన్ని పార్టీలు, ప్రభుత్వలు రంగా జయంతి, వర్ధంతి చేస్తూ ప్రజలను, రంగా అభిమానులును మోసం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలకు పేర్లు నమోదు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఏమిటి అని శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి బంధువులు పేర్లు మాత్రమే జిల్లాలకు, ప్రభుత్వ పథకాలు కి పెట్టి, ఇతర వర్గాలకు చెందిన త్యాగాలు చేసిన నాయకులు పేర్లు పెట్టకుండా 75 సంవత్సరాల నుండి కుల వివక్ష చూపుతున్నారని విమర్శించారు. కాపు, బిసి, దళిత, గిరిజన నాయకులు పట్ల చిన్నచూపు తగదు అని శ్రీనివాస రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు నాడు ప్రధాన కార్యదర్శి లంక రాంబాబు, మహిళా నేత సామ్రాజ్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



